నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 25, జనవరి 2023 16 పేజీలు

# బాలికలను వేదిస్తే కఠిన శిక్షలు తప్పవు

## సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 ప్రభాతవార్త

మైనర్ బాలికలను ఏ విధంగా వేధింపులకు గురి చేసినా ఫొక్సో చట్ట ం ప్రకారం కఠిన శిక్షలు తప్పవని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ హెచ్చరించారు. బిసి వెల్ఫేర్ బాలికల పాఠశాలలో మంగళవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బాలికల,

2లో...




# మత సామరస్యానికి ప్రతీక.. జాన్‌పహాడ్ దర్గా




**పాలకవీడు, ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా జాన్‌పహాడ్ సైదులు దర్గా విరాజిల్లుతోంది. మండలంలోని జాన్‌పహాడ్ సైదులు దర్గాకు రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో సైతం ప్రత్యేక గుర్తింపు ఉంది. నేరేడుచర్ల మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరం, పాలకవీడు మండల కేంద్రానికి 13 కిలోమీటర్ల దూరం, నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రానికి 9 కిలోమీటర్ల దూరంలో ఈ దర్గా ఉంది. ముస్లింల దర్గా అయినా ఇక్కడికి 80 శాతం మంది హిందువులే వస్తుంటారు. జాన్‌పాక్ షహీద్ కాలక్రమేణా జాన్‌పాక్ సైదాగా, జాన్‌పహాడ్ సైదులుగా పేరొందారు. ఇక్కడ ఏటా జనవరి నెల చివరి శుక్రవారం రోజున ఉర్సు ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు కొనసాగుతాయి.

2 లో..



26 నుండి 28 వరకు జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలు
తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల రాక
ఉర్సుఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



# చాలీచాలని వేతనాలతో.. అవస్థలు

ఉద్యోగ భద్రతతో పాటు పనికి తగిన వేతనం చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్ల డిమాండ్

**నడిగూడెం, ప్రభాతవార్త :** చాలీచాలని వేతనాలు, ఉద్యోగ భద్రత లేదు. నెలవారీగా వేతనాలు రావు, సర్వీస్ క్రమబద్ధీకరణ అవుతుందనే నమ్మకం లేదు. సమస్యల పరిష్కారానికి చేస్తున్న ఆందోళనలకు స్పందన లేదు. తీవ్ర పనిభారం, నిత్యం ఎన్నో పనుల్లో మునిగి తేలుతూ కాలం వెల్లదీస్తున్నారు గ్రామపంచాయతీల్లో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లు. బతుకు బండి లాగేందుకు మల్టీపర్పస్ వర్కర్లుగా పని చేస్తున్నామే తప్ప చెల్లించే వేతనాలు ఏ మూలకు సరిపోవటంటున్నారు. 2020, ఫిబ్రవరిలో ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్‌ను గ్రామపంచాయతీలలో నియమించింది. మూడు సంవత్సరాలుగా ఆయా గ్రామాల్లో అనేక రకాల పనులు చేస్తూ సమస్యల పరిష్కారానికి గ్రామాభివృద్ధిలో తమ వంతు పాత్రను నిర్వర్తిస్తున్నారు.

2 లో..





2లో...

# మేళ్ళచెరువు జాతరకు రూ.50 లక్షలు మంజూరు

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్ళచెరువు జనవరి 24 ప్రభాతవార్త

ఫిబ్రవరి 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు మేళ్లచెరువులో జరుగనున్న మహాశివరాత్రి తిరునాళ్ల జాతర, కల్యాణ మహోత్సవముల కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం జరిగిన మహా శివరాత్రి ఐదు రోజుల కళ్యాణ మహోత్సవముల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల గురించి వివిధ శాఖల



2లో...

# కంటి వెలుగు కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ

నూతనకల్, జనవరి 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మిర్యాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపునకు కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలన్నారు. అదే విధంగా కంటి పరీక్షలకు అవసరమైన సామాగ్రిని కేంద్రాల వద్ద సిద్దంగా ఉంచాలని



2 లో..

# స్వామివారిని దర్శించుకున్న జిహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్

యాదగిరిగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త:

యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారిని మంగళవారం జిహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ బి. సంతోష్ దర్శించుకుని

## మతసామరస్యానికి ప్రతీక జాన్‌పహాడ్ దర్గా

(మొదటి పేజీ తరువాయి..)

**జాన్‌పహాడ్ దర్గా చరిత్ర:**

జాన్‌పహాడ్‌లో సైదులు దర్గాను భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. అదే విధంగా గొల్లభామ శిల అయిన ప్రదేశాన్ని గొల్లభామ గుట్టగా భావించి ఇక్కడికి వచ్చిన భక్తులు అక్కడ నమస్కరించి తలా ఒక రాయి విసిరి వెళ్తుంటారు. అదే విధంగా సైదులు బాబా సేనానికి ఇక్కడ ప్రత్యేక సమాధి ఉంది. ఆయన సమాధి చుట్టూ పలువురు సైనికుల సమాధులు ఉన్నాయి. ఇక్కడికి వచ్చే భక్తులు సేనాని సమాధి చుట్టూ ఏర్పాటు చేసిన గ్రిల్స్‌కు తాళాలు వేస్తారు. కోరికలు తీరితే ఇక్కడికి వచ్చి కందూరు చేసి తాళం తీస్తారు. ఇది అనాధిగా వస్తున్న సంప్రదాయం. ఇక్కడ నాగేంద్రుడి పుట్ట సైతం ఉంది. హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే నాగేంద్రుడిని ఇక్కడికి వచ్చే ముస్లిం భక్తులు కూడా పూజించడం విశేషం. నాగేంద్రుడి పుట్ట ఉన్న చెట్టుకు ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి శుక్రవారం ఇక్కడ భక్తులు కందూరు పేరుతో మొక్కు చెల్లించుకుంటారు. కోరిన కోరికలు తీరితే గొర్రెపోతులు, మేకపోతులు, కోళ్లు బలిచ్చి భక్తులు మొక్కు చెల్లించుకుంటారు.

**మూడు రోజుల ఉత్సవం:**

సైదన్న దర్గా ఉత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ నెల 26న గుసూల్ షరీఫ్‌లో భాగంగా ఉదయం సైదులు బాబా సమాధులపై ఉన్న పాత చాదర్‌లను తొలగించి సమాధులను శుభ్రం చేస్తారు. వాటి చుట్టూ కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం సైదులు బాబా సమాధులపై దట్టీలను ఉంచి పూలతో అలంకరించి ఉర్సు ప్రారంభిస్తారు. 27న గంధోత్సవం, 28న ప్రత్యేక దీపారాధనతో ఉత్సవాలు ముగుస్తాయి.

**జాతరకు చురుగ్గా ఏర్పాట్లు:**

దర్గా వద్దకు వచ్చే భక్తుల సదుపాయాల కోసం రెవిన్యూ, పంచాయితీ సిబ్బందితో పాటు డెక్కన్ సిమెంట్ కర్మాగార యాజమాన్యం మంచి నీటి ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య, ఆరోగ్యం, పోలీస్, ఆర్టీసి, అగ్నిమాపక, 108 సిబ్బంది, ఎక్సైజ్ శాఖలు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు హుజూర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నారు. సీఐ రామలింగారెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో వెంకటాచారి, ఎస్ఐ సైదులుగౌడ్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్ ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. దర్గా వద్ద భక్తులను నియంత్రించడానికి దర్గా ఎదుట, లోపల ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నారు. శూన్యపహాడ్ రహదారి వెంట, జాన్‌పహాడ్ రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద వేర్వేరుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నారు. పార్కింగ్ ప్రదేశాలను దోజర్లు, జేసీబీలతో చదును చేస్తున్నారు.

**ప్రముఖులకు ఆహ్వానాలు:**

దర్గా ఉర్సుకు హాజరు కావాలని కోరుతూ వక్ఫ్‌బోర్డు అధికారులు, దర్గా ముజావర్ జానీబాబా పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు అందించారు. మంత్రులు గుంటక ఓడ్ల జగదీష్‌రెడ్డి, మహిమూద్‌అలీ, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులకు ఆహ్వానం అందించారు.



## బాలికలను వేదిస్తే కఠిన శిక్షలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి..)

మహిళల శ్రేయస్సు కొరకు వరకట్న నిరోధక చట్టం, ఫోక్సో చట్టం, బాలిక సంరక్షణ చట్టం తదితర చట్టాలున్నాయన్నారు. 18 సంవత్సరాలలోపు వయసుఉన్న బాలికలకు వివాహం జరిపించడం చట్ట విరుద్ధమని అటువంటి చర్యలకు పాల్పడిన తల్లిదండ్రులను కఠినంగా శిక్షిస్తామన్నారు. స్వతహాగా న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేని వారికి మండల న్యాయసేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని నియమిస్తామన్నారు. బాలికలు ఉన్నత చదువులు చదివి అన్నిరంగాలలో రాణించి దేశ అభ్యున్నతికి తోడ్పడాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజిపి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, న్యాయవాదులు ఎం.ఎస్.రాఘవరావు, చక్రాల వెంకటేశ్వర్లు, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ అనిత, వైస్ ప్రిన్సిపాల్ మీరాబి, కోర్టు సిబ్బంది శ్యాం కుమార్, జానయ్య, సలీం, పారాలీగల్ వాలంటీర్లు ఖాసిం,లత, నాగలక్ష్మి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చాలీచాలని వేతనాలతో అవస్థలు

(మొదటి పేజీ తరువాయి..)

ఒక్కొక్క మల్టీపర్పస్ వర్కర్‌కు నెలకు రూ. 8500 చెల్లిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 500 జనాభాకు ఒక మల్టీపర్పస్ వర్కర్‌ను నియమించారు. ముందుగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి జిల్లా పంచాయతీ అధికారులకు పంపితే వారు ఆమోదించిన మీదట గ్రామాల్లో మల్టీపర్పస్ వర్కర్లను గ్రామ సర్పంచ్‌లు నియమించుకుంటారు. నెలవారీ వేతనాలు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధుల నుండి చెల్లిస్తారు. చెక్కులపై సర్పంచ్, ఉపసర్పంచ్ సంతకాలు చేసి మల్టీపర్పస్ వర్కర్స్ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. వేతనాలు కూడా నెలవారీగా రావడం లేదు. మూడు, నాలుగు నెలకొకసారి చెల్లిస్తుండడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకు ంటున్నారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఏ గ్రామపంచాయతీలో చూసినా ఒకరిద్దరు రెగ్యులర్ ఉద్యోగులు తప్ప అంతా మల్టీపర్పస్ వర్కర్లు కనిపిస్తున్నారు. 2011 జనాభా ప్రకారం ప్రతి గ్రామంలో 3-6 మంది మల్టీపర్పస్ వర్కర్లు పనిచేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో చేపట్టే ప్రతి పనిలో వారు చేయి వేయకపోతే ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. మురుగు కాలువలు, వీధులు, మంచి నీటి ట్యాంకులు శుభ్రం చేయడం, గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడం, సెగ్రిగేషన్ షెడ్లు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల్లో పనులు చేపట్టడం, వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం తదితర కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటలకే విధులకు హాజరవుతూ రోజు 8-10 గంటలు కేటాయించిన పనులు పూర్తి చేస్తారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారంటే టెంట్లు, కుర్చీలు తదితర ఏర్పాట్ల పనులు కూడా మల్టీపర్పస్ వర్కర్లు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇకపోతే నిత్యావసర వస్తువుల, కూరగాయల ధరలు నింగికంటాయి. మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి. ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవు. వచ్చే వేతనం సరిపోక నెలవారీగా రాక జీవనం ఇబ్బందిగా మారి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు జరగడం లేదని వాపోతున్నారు. వేతనాలు రూ. 8500 నుండి రూ. 22 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని తదితర సమస్యల పరిష్కారానికై మల్టీపర్పస్ వర్కర్లు సిఐటియు నాయకులు పలుమార్లు ఆందోళన చేపట్టారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపట్టి వినతిపత్రాలు అందజేసినప్పటికీ సమస్య సమస్యగానే మిగిలిందని ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో జనాభా పెరిగిన నేపథ్యంలో అదనంగా మల్టీపర్పస్ వర్కర్లను నియమిస్తే ఉన్న వారిపై కొంత పనిభారం తగ్గనుంది. వేతనాలను పెంచి నెలవారీగా చెల్లిస్తే తప్ప మల్టీపర్పస్ వర్కర్లుగా చేరేందుకు ముందుకొచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. సరిపడా వర్కర్లు లేకపోవడంతో గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. జనాభా పెరగడం, గ్రామాల్లో పనులు అధికమవడంతో సర్పంచ్‌లు, కార్యదర్శులు కూడా ఉన్న వారితో సకాలంలో అన్ని పనులు పూర్తి చేయించలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వేతనాలను పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని పలువురు మల్టీపర్పస్ వర్కర్లు కోరుతున్నారు.

**మల్టీపర్పస్ వర్కర్ల వ్యవస్థను రద్దు చేయాలి: మల్లెల వెంకన్న, సిఐటియు నాయకులు**

మల్టీపర్పస్ వర్కర్ల వ్యవస్థను రద్దు చేసి పనిచేస్తున్న వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి. కొత్తగా వర్కర్స్‌ను రెగ్యులర్ ప్రాతిపదికపై నియమించాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంలో భాగంగా నెలకు రూ. 22 వేలు వేతనం చెల్లించాలి. జనాభాకు సరిపడా వర్కర్లను నియమించి ఉన్న వారిపై పనిభారం తగ్గించాలి.

## కంటి వెలుగు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)



పరీక్షలు నిర్వహించిన వెంటనే మందులను అద్దాలను అందించాలని ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించాలని సూచించారు. కంటి వెలుగు కేంద్రానికి వచ్చిన వారి నమోదు వివరాలను పరిశీలించే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్న, వైస్ ఎంపీపీ జక్కి, పరమేష్, ఉపసర్పంచ్ మన్యం రమేష్, ఎమ్మార్వో జమీరుద్దీన్, ఎంపీడీవో ఇందిరా, వైద్యాధికారిని ఆశ్రిత, తారమ్మ, ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న జిహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో ఆయన ప్రధానాలయంలో శ్రీ స్వామి వారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చన స్వాములు వేద ఆశీర్వచనాలు చేయగా ఆలయ అధికారులు అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందించారు.

## మేళ్ళచెరువు జాతరకు రూ.50 లక్షలు మంజూరు

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు,ప్రజాప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు సారధ్యంలో జరిగిన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 18నుంచి 22 వరకు ఐదు రోజుల మహాశివరాత్రి తిరునాళ్ల జాతర, కళ్యాణ మహోత్సవముల కార్యక్రమాలకు రూ.50లక్షలు ప్రత్యేక నిధులను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మంజూరు చేశారని హర్షధ్వానాల మధ్య తెలిపారు. ప్రతి సంవత్సరం జాతరకు రూ.50 లక్షలు ప్రభుత్వ నిధులు ఉండేవిధంగా కెసిఆర్ మంజూరు చేశారని వివరించారు. అదేవిధంగా జాన్‌పహాడ్ దేవాలయానికి రూ.50 లక్షల నిధులను ముఖ్యమంత్రి మంజూరు చేశారని అన్నారు. మేళ్ళచెరువు తిరునాళ్ల జాతరలో జరుగు ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందేలకు రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా వస్తారని, ఎద్దుల పందేలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు ప్రథమ, ద్వితీయ రెండు ట్రాక్టర్లు, మూడవ, నాల్గవ బహుమతులుగా రెండు బుల్లెట్లు మొత్తంమీద ఎద్దుల పందేలకు సుమారు రూ.కోటి బహుమతులను అందజేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ నిధులతో, దాతల సహకారంతో ఆలయమును చాలా గొప్పగా అభివృద్ధి చేశామని అన్నారు. నూతన కోనేరుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.3 కోట్ల 50లక్షల ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచామని, త్వరలో మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎద్దుల పందేలకు రూ.కోటి నిధులతో ఇండోర్‌స్టేడియంను భారీ స్థాయిలో నిర్మించేందుకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు.

లక్షలాది మంది జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పరిశ్రమల యజమానులు శ్రద్ధచూపాలని, భక్తులకు అన్నివిధాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆలయ ఆవరణలో మార్కండేయ దేవాలయమును నిర్మించే ందుకు రూ.5లక్షల నిధులు, అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి రూ.5లక్షల నిధులు మంజూరుచేశామని తెలిపారు. శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి వారి ఆలయంను రాబోయే రోజులలో ఇంకా భారీస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి,అధికారులు మహేంద్రకుమార్, రమేష్, గుజ్జుల కొండారెడ్డి, కొల్లు దామోదర్‌రావు, శ్రీరాములు, మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఇర్ల నారాయణరెడ్డి, పివిడి.ప్రసాద్, సురేష్‌యాదవ్, వీరయ్య, వెంకటేశ్వర్లు, స్వామి, శ్రీనివాస్, రంగరాజు,జగన్నాధరావు, డాక్టర్‌నాగేశ్వరరావు, రమేష్, ప్రేమ్‌సింగ్, వెంకన్న, రాజుకుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి,నాగిరెడ్డి,రాంబాబు, వెంకటరెడ్డి, శివకుమార్, మైపాల్‌రెడ్డి, సూర్యకళ, శ్రీహర్ష, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, గార్లపాటి వాసుదేవరావు, జాతర ఏర్పాట్ల గురించి, తమ తమశాఖల బాధ్యతల గురించి వివరించారు. ఈ జాతర ఏర్పాట్ల సమావేశంలో అన్నిశాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, సిమెంట్ పరిశ్రమల అధికారులు, జాతర కమిటీలు, ఎద్దుల పందెముల కమిటీలు, ప్రభల కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

చండూరు, జనవరి 24 (ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు ఆడపిల్లల తల్లులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదివిద్దాం అనే అంశంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాల కార్మికులు కాకుండా ప్రతి ఒక్కరూ బడికి వెళ్లేలా చూడాలని ఆడపిల్లలకు 21 సంవత్సరాలు, మగ పిల్లలకు 23 సంవత్సరాలు దాటకుండా పెళ్లిళ్లు చేయకూడదని, మంచి, చెడు ప్రవర్తనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునీత, కేదారి, మణెమ్మ, జగదీశ్వరి, విజయనిర్మల, సునీత, ఆస్మాబేగం పాల్గొన్నారు.

## గుర్తింపు లేని నిర్మాణాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

కోదాడ రూరల్, జనవరి 24 (ప్రభాతవార్త

పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గుర్తింపు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను గుర్తించి వారం రోజుల్లో నోటీసులు జారీ చేసి తదుపరి వాటిపై చర్యలు చేపడతామని ఆర్డీవో కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మించిన వాటిని గుర్తించి నోటీసులు అందజేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు మేరకు అన్ని అనుమతులు పొందిన తరువాతనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, పట్టణ సిఐ శివశంకర్, ఆర్‌అండ్‌బి డీఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిర స్థల పరిశీలన : డాక్టర్ శ్రీదేవి

చింతపల్లి, జనవరి 24, (ప్రభాతవార్త:



చింతపల్లి మండలం జర్పుల తాండాలో ఈ నెల 27న నిర్వహించే కంటి వెలుగు శిబిర స్థలాన్ని మంగళవారం వైద్యాధికారి శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండో విడత కంటి వెలుగులో భాగంగా తాండాలో మూడు రోజుల పాటు శిబిరం గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో కొనసాగుతుందని 18 సంవత్సరాలుపై బడినవారు చూపు మందగించినవారు సత్వరమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ యాదయ్య, జయ, స్థానిక సర్పంచ్ బంగారి జగన్, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలలో పశువైద్య శిబిరం

నూతనకల్, జనవరి 24, (ప్రభాతవార్త:



మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరాన్ని సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్నలు వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులకు గ్రామంల్లో పశు సంపద పాల ఉత్పత్తితో ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఎంపీడీవో ఇందిరా డాక్టర్ రవికుమార్, అనిత, వెంకన్న, గోపాలమిత్రలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నాంపల్లి, జనవరి 24 (ప్రభాతవార్త



మండలంలోని గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామపంచాయితీల్లో ఐదు నెలల నుండి పదకొండు నెలల వరకు వేతనాలు పెండింగ్ ఉండడంతో కార్మికులు అర్ధాకలితో గడపాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామపంచాయితీలో బడ్జెట్ లేదని కొద్ది రోజులు, బడ్జెట్ వచ్చిన తరువాత ఇతర అవసరాలకు వినియోగించడం దుర్మార్గమన్నారు. అదే విధంగా 8 గంటల పని, ఆదివారం సెలవు లేకుండా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్మికులపై అధికారులు, ప్రజాప్రతినిధుల వేధింపులు అరికట్టాలని, గ్రామపంచాయితీలో పనిచేసే కార్మికులకు సబ్బులు, మాస్కులు, శానిటైజర్, డ్రెస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరవధిక సమ్మె చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి మురళి, జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కార్మికులు నాంపల్లి నరేష్, గంటల రవి, గాదెపాక మరియమ్మ, వంగూరు ఈరమ్మ, సులోచన, ఎల్లమ్మ, రాములమ్మ, లక్ష్మయ్య, ఎల్లయ్య, రామచంద్రం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

తుంగతుర్తి, జనవరి 24, (ప్రభాతవార్త:



ఎరువుల డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ సంచాలకులు జగ్గునాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ఎరువుల విక్రయ డీలర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత రబీ సీజన్ దృష్ట్యా రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎరువుల డీలర్లు ఎరువులు విక్రయించుకోవాలని అన్నారు. నాణ్యమైన ఎరువులను మాత్రమే రైతులకు విక్రయించి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. ఎరువుల ధరల పట్టికల తో పాటు ప్రతి డీలర్ తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్‌ను అమలు చేయడంతో పాటు కంప్యూటర్‌లో నమెదు చేయాలన్నారు. ఈ మేరకు ఎరువుల విక్రయాలపై డీలర్లు తీసుకోవలసిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల, తిరుమలగిరి, నాగారం, వ్యవసాయశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, మురళి, వికాస్‌తో పాటు వ్యవసాయ విస్తరణాధికారులు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి, జనవరి 24, (ప్రభాతవార్త:.




రెండో విడత కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిటీసీఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం మండలంలో చింతపల్లి, హోమంతాపల్లిలో కంటి వెలుగు శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల తీరును పరిశీలించారు. కంటి వెలుగు శిబిరాలను గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజు 140 మందికి తగ్గకుండా ఉచిత కంటి పరీక్షల నిర్వహణ జరుగుతున్నట్లు తెలిపారు. రోగులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ కళ్ల జోళ్లు పంపిణీ చేస్తున్నట్లు ప్రత్యేక కళ్లజోళ్లు అవసరమైన వారికి ఆర్డర్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు వారం రోజుల్లో అందజేస్తారని తెలిపారు. తనిఖీ లో భాగంగా వారి వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శ్రీదేవి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్స్ శుభ, శ్రీ. శివకుమార్, అప్టోమెటిస్ట్ రజిత, ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

చింతపల్లి, జనవరి 24, (ప్రభాతవార్త:



జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు మంగళవారం చింతపల్లి మండలం ఘడియగౌరారం వింజమూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ఆడ పిల్లల సంరక్షణ చదువు విద్య ప్రాముఖ్యత ఆత్మ రక్షణ బాలికల హక్కులు తదితర పథకాల గురించి తల్లులకు ఐసీడీఎస్ సూపర్వైజర్లు అంజమ్మ, సుగుణ అవగాహన కల్పించడం జరిగింది. వింజమూర్ అంగన్వాడి రెండు కేంద్రాలలో డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి ఉత్తీర్ణులు అయినవారికి బహుమతులు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వింజమూరు సర్పంచ్ లలితా బాయి, గౌరారం సర్పంచ్ లక్ష్మీ, అంగన్వాడి టీచర్స్ పుష్పలత, రత్న ప్రభ, కృష్ణవేణి, ప్రమీల, కరుణ, లక్ష్మీ, వెంకటమ్మ, వీణ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మామిడి కళ్యాణ్ చక్రవర్తి కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జున రెడ్డి

పెన్‌పహాడ్, జనవరి 24, (ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి సైదయ్య, వసంత పెద్ద కుమారుడు కళ్యాణ్ చక్రవర్తి ఈ నెల 15వ తేదీన నాగార్జున సాగర్ నాగుల పాటి అన్నారం బ్రిడ్జి వద్ద ఎడమ కాలువలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందగా కుటుంబాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పరామర్శించి మాట్లాడారు. మామిడి సైదులు చిన్నప్పటి నుండి ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘంలో అటు తర్వాత సీపీఎం రాజకీయాలకు ఆకర్షితుడై కొంతకాలం వరకు పనిచేశాడని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని చేతికి ఎదిగిన కుమారుడు ప్రమాదంలో చనిపోయినందుకు ప్రభుత్వం 25 లక్షల ఎక్సగ్రేషియా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, చిన్నపంగి నర్సయ్య, సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, బీమపంగి వెంకన్న, తదితరులు ఉన్నారు.



# కార్మిక, కర్షక పక్షపాతి హన్మంతు చంద్రన్న

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, జనవరి 24, ప్రభాతవార్త: కార్మిక, కర్షక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన కార్మిక, కర్షక పక్షపాతి హన్మంతు చంద్రన్న అని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో దేవరకొండ మాజీ సర్పంచ్ హన్మంతు చంద్రన్న 18న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రన్న ఆశయ సాదన కొరకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రన్న జీవితాన్ని కార్మిక, కర్షకులకు అంకితం చేశారని పేర్కొన్నారు. వివిధ రంగంలో కార్మికులను, కర్షకులను ఏకం చేయడానికి కృషి చేశారని కొనియాడారు.



చంద్రన్నకు నివాళులు అర్పించడమంటే అన్నారు. ప్రజా ప్రతినిధులకు ఆదర్శకంగా ఉండి తన రాజకీయ జీవితాన్ని కొనసాగించిన గొప్ప నాయకుడు చంద్రన్న అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవరకొండ 9వ వార్డు కౌన్సిలర్ హన్మంతు వెంకటేశ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి కార్యక్రమంలో జడ్పిటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు సిరందాస్ కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు, ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, స్పోర్ట్స్ అసో సియేషన్ అధ్యక్షులు ఎన్విటి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, హన్మం తు రాఘవేందర్‌గౌడ్, హన్మంతు సాయి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాఘవాచారి, రాజుల రాజేస్, దీప్లా నాయక్, చింతపల్లి పుల్లయ్య, అబిషేక్, బోయపల్లి రాములుగౌడ్, చిత్రం ఏసోబు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి దాతల చేయూత అభినందనీయం

పెన్‌పహాడ్, జనవరి 24, ప్రభాతవార్త: సీతారామాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంకు దాతల చేత అభినందనీయమని దేవాలయ కమిటీ చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో దాత నిజామాబాద్ వాస్తవ్యులు దనపాల్ సత్యనారాయణ దేవాలయ నిర్మాణానికి ఇంద్రసేనారెడ్డి ప్రోత్సాహంతో 25 వేల రూపాయలను దేవాలయానికి చైర్మన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు దేవాలయ నిర్మాణానికి బాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి దనమ్మ, రామకృష్ణారెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలేరుటౌన్, జనవరి 24, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంగ కిరణ్, యూత్ ప్రధాన కార్యదర్శి కర్రే అజయ్, ఆలేరు మండల అధ్యక్షులు కంద్రాజు వెంకటేశ్వర్లు రాజు ఆద్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో యూత్ కాంగ్రెస్ క్యాలెండర్లను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో షారాజీపేట గ్రామ శాఖ అద్యక్షులు కంతి నాగరాజు, ఉట్కూరి సురేస్, కొల్లూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు గాజుల దశరథ, షార్బనాపురం కాంగ్రెస్ నాయకులు కారే రమేస్, సైదాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుందర పట్టణముగా తీర్చిదిద్దడమే లక్ష్యం: చైర్మన్

ఆలేరుటౌన్, జనవరి 24, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటి సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో 3వ వార్డు బూడిగ జంగాల కాలనీలో 6 లక్షల రూపాయలు మున్సిపల్ నిధులతో చేపడుతున్న అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేస్, వైస్ చైర్మన్ మోరిగాడి మాదవి, వెంకటేశ్, కౌన్సిలర్ బెతి రాములు, మాజీ సర్పంచ్ దాసి సంతోస్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, కో ఆప్షన్ బింగి రవి లత, సరాబు సంతోష్, అంజన్ కుమార్, ఎండి ఫయాజ్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, మన్నెం సంతోష్, బింగి గణేష్, మోతె తిరుపతి, జూషవా, ముత్తయ్య, కనకయ్య, టింకు, సోషల్ మీడియా కో కన్వీనర్ బన్నీ, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

ఆత్మకూర్‌ఎస్, జనవరి 24, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలు విద్య, సమాజంలో పాత్ర, బాలికలకు స్వేచ్ఛ, సమానత్వం అనే అంశాలపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలకు, నాటకాలు గేమ్స్ రంగాలలో గెలుపొందిన వారికి మంగళవారం మండల తహశీల్దార్ హేమమాలిని యస్ఐ యాదవేందర్‌రెడ్డి కలసి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బాగ్యలక్ష్మి, కేజీబీవి స్కూల్ ప్రిన్సిపల్ సరస్వతి, హెడ్ కానిస్టేబుల్ యేసయ్య, ఉపాధ్యాయులు రఘు, నాగలక్ష్మి, ఏంవి ఫౌండేషన్ మండలి ఇంచార్జి వత్సవాయి లలిత, నాయిని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులను పరిశీలించిన సీఇఓ

పెన్‌పహాడ్, జనవరి 24, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో జిల్లా కార్యనిర్వాహక అధికారి సురేష్ రికార్డులను ఆకాశ్మీకంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిలో భాగంగా 2020/21, 2021/22 సంవత్సరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. అధికారులు విదులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. భాద్యతల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీవో సురేష్, సీనియర్ అసిస్టెంట్ వహిదాబేగం, ఎంపీఓ రవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్, జనవరి 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన అనంతుల వీరస్వామి అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం పదివేల రూపాయల ఆర్థిక సాయం సర్పంచ్, పీఎసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్నలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేస్, ఆలయ కమిటీ చైర్మన్ కనకటి పళ్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేస్, గ్రామ శాఖ అద్యక్షులు పెద్దింటి మదు, అనంతుల అంజి అనంతుల రాజు, ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలపై అంక్షలు వద్దు

నూతనకల్, జనవరి 24, ప్రభాతవార్త:



సమాజంలో బాలికలపై ఉన్న ఆంక్షలు తొలిగించాలని నూతనకల్ గ్రామ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో కిషోర్ బాలికలచే ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ బాలికలపై వివక్షతను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి, సంగినేని రాధిక, అంగన్వాడి టీచర్లు రహిమ, రఫియా, నాగలక్ష్మి, కిశోర, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

అర్వపల్లి, జనవరి 24, ప్రభాతవార్త:



జాతీయ బాలికల దినోత్సవం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్, ప్రత్యేకాధికారి నాగరాణి, ఉపాధ్యాయురాలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# బాలికా రక్షణ అందరి భాద్యత

శాలిగౌరారం, జనవరి 24 ప్రభాతవార్త

బాలికల రక్షణ మనందరి భాద్యత అని చిత్తలూరు సర్పంచ్ మామిడికాల జయమ్మ, ఎంపిటిసి దాసరి ప్రమీల అన్నారు. మంగళవారం మండలంలోని చిత్తలూరు గ్రామంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, లలిత, వసంత, అనిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# సర్వసభ సమావేశంలో పలు అంశాలపై డిమాండ్ చేసిన పాశం శ్రీనివాస్ రెడ్డి

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*

మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో మండలం లోని పలు సమస్యలపై చర్చ జరగాలని అదే విధంగా పూర్తి చేయాల్సిన పలు అంశాలపై తమ డిమాండ్లను ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి అధికారుల ముందు ఉంచారు.




-నార్కెట్‌పల్లి చెరువులో ప్రభుత్వ భూమి మరియు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న భూమిని కొందరు రియల్‌ఎస్టేట్ వాళ్ళు చెరువుని ఆక్రమించుకోగా అధికారంలో ఉన్న ప్రభుత్వం నిమ్మకు నరేత్తనట్లుగా ఉంటుందని, వెంటనే అడ్డుకోవాలని లేదంటే ఇది పోరాటాలకు దారి తీస్తుంది అన్నారు.

-అదే విధంగా రోడ్డు వెడల్పుతో వ్యాపారస్తులు తమ జీవనాధారాన్ని కోల్పోయారని వారికి ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ భూమిని, చికెన్, పండ్లు, కూరగాయలు అమ్ముకునే వారికి కేటాయించి ఆర్‌అండ్‌బి బంగ్లాను గోపలాయిపల్లి కమాన్‌కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయాలని,

-ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల మరియు కళాశాలల్లో కూడా ఏర్పాటు చేయాలని,

-గ్రామంలోని 13,14 వార్డులో ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లని తొలగించాలని

-ఇదివరకులాగే నార్కట్‌పల్లి బస్టాండ్‌లో టిఎస్‌ఆర్‌టిసి కి చెందిన ప్రతి ఎక్స్‌ప్రెస్, సూపర్‌లగ్జరీ బస్సు తప్పక ఆగేలా చర్యలు తీసుకోవాలని,

-నార్కట్‌పల్లిలోని వైఎస్‌ఆర్ కాలనీలో ఇండల ప్లాట్ల అవకతవకలపై విచారణ జరిపించాలని, మిగిలిన ప్లాట్లను నిరుపేదలకు కట్టించాలనితో ప్రజా సమస్యలను అధికారులు , ప్రజాప్రతినిధులు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని లేదంటే పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# హుండీ ఆదాయం 32 లక్షలు

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను మంగళవారం స్వామి వారి మహామండపంలో లెక్కించారు. నల్లగొండ దేవాదాయ శాఖ సహాయ కమిషనరు కే.మహేంద్రకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి నవన్ కుమార్‌ల పర్యవేక్షణలో జరిగిన హుండీ లెక్కింపులో మొత్తం 49 రోజులకు గాను భక్తులు అమ్మవారి హుండీలో రూ.6,54,000/-, స్వామి వారి హుండీల మొత్తం రూ.25,50,800 మొత్తం రూ.32,04,800/- వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణ, నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయ సిబ్బంది ఎన్.నిఖిల్ ,ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రెడ్డి, ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, ఐడిబిఐ చెర్వుగట్టు బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని ఆనవాలు తెలిపిన బంధు వులు

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*



రెండు రోజుల క్రితం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శివారులో మొటె లక్ష్మయ్య వ్యవసాయ భూమి వెనకాల ఉన్న వెంచర్లో దొరికిన గుర్తుతెలియని మతదేహం ఆనవాలను పోలసులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియాలో ప్రసారం చేయగా అతని శరీరంపైఉన్న పచ్చబొట్టు ఆధారంగా మతుడు తన సోదరుడని రెడ్డి కాలనీ హాలియాకు చెందిన కంభంపాటి ఏడుకొండలు తండ్రి బక్కయ్య (28) అని అతని సోదరుడు కంభంపాటి నరేందర్ తెలిపినట్లు సమాచార ం.రజక కులస్తులైనా వృత్తిరీత్యా కారు డ్రైవర్‌గా పని చేస్తున్న తన సోదరుని హత్యకు గల కారణాలపై దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని పోలీసులకు ఫిర్యాదు చేపినట్లు స్థానిక ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు.

# కంటి వెలుగు ద్వారా దృష్టి లోపాలకు చికిత్స

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరచాలనే సంక ల్పంతో అమలు చేస్తున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా ప్రజలకు దృష్టి లోపాలను పరీక్షించి వారికి తగిన అద్దాలను అంద జేయడానికి అందరూ కృషి చేయాలని డిఎమ్‌హెచ్ఓ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అక్కెనపల్లి పిహెచ్‌సిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ , మెడికల్ ఆఫీసర్, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిక

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*



మండలానికి చెందిన నియోజక వర్గ బిసిసెల్ నాయకుడు చిరుమర్తి సైదులు మంగళవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మరియు భువనగిరి పార్లమెంటు అధ్యక్షుడు కుదారరూపు కృష్ణమాచారి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర నాయకులు ఆయ నకు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంటరపు శివరాం, ఉపాధ్యక్షుడు లింగాల యాదయ్య, ప్ర.కార్యదర్శి చింత రాజు, జిల్లా నాయకులు చింత లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి సేవలను సద్వినియోపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*



ఆర్‌టిసి అందిస్తున్న బస్సు పాసులను , కార్గో సర్వీసులను ప్రతి ఒక్కరూ సద్వినియోపముకుని ఆర్‌టిసిని ఆదరించాలని బస్‌డిపో మేనేజర్ వెంకటమ్మ కోరారు. మంగళవారం నార్కట్‌పల్లి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజల వద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో భాగంగానిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రయా ణీకులకు ఆర్‌టిసి సేవలను వివరించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది నర్సింహ్మ, యాసిన్ అలీ, పరమేశ్వరులు,మదనాచారి, శ్రీనివాసులు, సుధాకర్, సంతోష్, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారాలతో యువత ఆర్థికంగా ఎదగాలి

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*



కేవలం ఉద్యోగాలే కాదు వ్యాపార రంగంలో కూడా యువత రాణించి ఆర్థికంగా ఎదగాలని చిరుమర్తి చాయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కామినేని ఆస్పత్రి పరిధిలో ఏర్పాటు చేసిన హమ్ పాంచ్ రెస్టారెంట్‌ను ఆయన ముఖ్య అతిధిగా హాజరయి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు,యుత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లయ్య మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోటకూరి ఎల్లయ్య ఆకస్మికంగా మృతి చెందగా గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ మంగళవారం ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# విద్యుత్ ఏఈని నిలదీసిన ఎంపిటిసి

*నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)*




మండల విద్యుత్ శాఖ ఏఈ తమ విధులను అసంపూర్తిగా నిర్వర్తిస్తున్నారని,గ్రామాలలో అనేక చోట్ల హైటెన్షన్ వైర్లు ఇండ్లపై వ్రేలాడుతు ప్రజల ప్రాణాలకు ఆపదగా మారినా వాటిని తొలగించకపోవడం, విద్యుత్ సంబంధిత పలు శాఖాపరమైన వైఫల్యాల పట్ల నార్కట్‌పల్లి ఏఈ చంద్రశేఖర్‌ను చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో నిలదీశారు.గ్రామంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఇండ్ల పై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని ఎన్ని మార్లు చరవాణి ద్వారా సమాచారమందించినా వారు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వారు ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేయగా ఏఈ స్పందిస్తూ ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన జడ్జిలు

*దేవరకొండ, జనవరి 24, (ప్రభాతవార్త):*

26వ తేదీన జరగబోయే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో దేవరకొండ అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్‌లో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను దేవరకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. రవీందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఒత్తిడిని తగ్గిస్తాయని, ఆరోగ్యాన్ని పెంపొం దిస్తాయని అన్నారు. నిత్యం క్లైయింట్లతో బిజీగా ఉండే న్యాయవాదులు పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెమ్మికంటి రమాశంకర్, సీనియర్ న్యాయవాది గాజుల అంజనేయులు, ఉపాధ్యక్షులు ఉమా మహేశ్వర్, స్పోర్ట్స్ సెక్రెటరీ రియాజోద్దీన్, న్యాయవాదుల వనం జగదీశ్వర్ రవికుమార్, మాడెం రాములు, వస్కుల శ్రీనివాస్, మాతంగి సురేష్, రాజశేఖర్, సాయి శంకర్, నూనె సురేష్ పాల్గొన్నారు.



# లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న మహిళా భక్తులు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :





భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మార్కండేయ స్వామి దేవాలయ 46వ బ్రహ్మోత్స వాలలో భ ఆగంగా మంగళవారం మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకుని దోలోరోహణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి హాజరై దోలోరోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా పూలతో అలంకరించిన ఉయ్యాలలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి దోల్ పేడ మంత్రోచ్చారణల మధ్య దోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించగా ఈ సందర్భంగా కాల పూలను మహిళ భక్తులు ఊరేగింపుగా తీసుకుచ్చి స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాజన సంఘ ఉపాధ్యక్షుడు అంకం మురళి, ఆలయ చైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షులు భోగచంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, ధర్మకర్తలు మంగళపల్లి రమేష్, భారత బాలరత్నం, పోలాది యాదగిరి, సీత కృష్ణ, భువనగిరి యాదగిరి, భోగ సిద్దిరాములు, గోలి యాదగిరి, గుండు బాలనరసింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత, యువజన సంఘాల నాయకులు, వివిధ భజన మండలి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తూట్లు పొడుస్తున్న ప్రభుత్వాలు

**-ప్రమోద్‌కుమార్**


భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని టూరిజం పార్కులో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు సిద్దేశ్వర నేతృత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులకు, వివిధ బాధ్యుల నాయకులకు జరుగుతున్న ట్రెనింగ్ క్యాంప్, అవగాహన సదస్సులో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి ట్రెనర్‌గా విచ్చేసిన సచిన్ నాయక్, జిల్లా బాధ్యులు అధ్యక్షులు గోరుకంటి రమేష్, భువనగిరి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్న ఈ సభలో ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పట్ల స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులకు గల హక్కులు, విధుల పట్ల ట్రెనింగ్, అవగాహన పొందడం జరిగిందని జాతిపిత మహాత్మ గాంధీజీ స్పూర్తితో రాజీవ్ గాంధీ నేతృత్వంలోనే స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధులు ఆత్మగౌరవంతో బతికారని బిజెపి, టీఆర్ఎస్ బిజేపీ , టిఆర్ఎస్ పాలకుల పాలనలో అనేక అనుమానాలు ఆటుపోట్లకు ఆత్మనూనత్యత భావానికి గురవుతున్నారని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులకు పాత రోజులు రావాలంటే తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. సమావేశంలో జిల్లా బాధ్యులు అధ్యక్షులు గోరుకంటి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, అత్మకూర్ ఎంపీపీ టి.మంగమ్మ, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్, భువనగిరి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్, భావండ్లపల్లి సర్పంచ్ సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూధన్ రెడ్డి, వంకమామిడి సర్పంచ్ బొడిగ శంకయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మెరుగు శశికళ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామమోహన్‌రెడ్డి, పిల్లాయిపల్లి ఉపసర్పంచ్ సతీష్‌చారి, కాసుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, ఎల్లంకి పూజ పెదరావులపల్లి ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఆర్టీపీఆర్ఎస్ స్టేట్ కో.ఆర్డినేటర్ గుణికంటి రమేష్, భోగ విష్ణు, వంగూరి పాండు, కీర్తి సంజు, గునిగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీశివ మార్కండేయ కోటి నవదుర్గా ఆలయంలో మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పద్మశాలీ కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు, ధ్వజారోహణం నిర్వహించి, పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా ఆలయంలో జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు జక్కుల ప్రసాద్, ఉపాధ్యక్షుడు రాడం అశోక్, కార్యదర్శి కైరంకొండ రాజగంగాధర్, నాయకులు నారాయణ, రమేష్, మనోజ్, దాసరి రాజశేఖర్, పెండెం గణేష్, గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, అశోక్, ఎస్.పి.ప్రసాద్, భమానందం, సుధాకర్, లక్ష్మయ్య, నరేష్, గంగాధర్, లక్ష్మీపతి, శ్రీను, భాస్కర్, వెంకటేష్, అజయ్, మురళి, భూమయ్య, మురళీధర్, అశోక్, మహేష్, అశోక్, ప్రవీణ్, పద్మశాలీ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

**-సామాక్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

మానకొండూరు,ప్రభాతవార్త :



నిత్యం బిజీ లైఫ్ లో క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ దేహదారుడ్యానికి ఎంతో మేలు చేస్తాయని రైతు సంఘాల నాయకుడు,ఒసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను సర్పంచ్ పోలాడి కవిత వంశీధర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలాడి రామారావు, ప్రజాప్రతినిధితో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్నారం సర్పంచ్ పోలాడి కవితావంశీధర్‌రావు, ఉపసర్పంచ్ బుద్దుల తిరుపతి, శంశాబాద్ సర్పంచ్ దొల్ల రమేష్, గట్టుదుద్దెనపల్లి ఎంపీటీసీ ఆకుల నర్సింగారావు, నాయకులు కొండ్ర సంపత్, గంగుల రవి, పోలాడి వంశీధర్‌రావు వన్నారం, షెంశాబాద్, గట్టుదుద్దెనపల్లి గ్రామాల క్రడాకారులు, పలువురు క్రీడా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలకు టివి, నోటు పుస్తకములు బహుకరణ

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 ప్రభాతవార్త



మండలపరిధిలోని శ్రీనివాసపురం యుపిఎస్ పాఠశాలకు మంగళవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రామిశెట్టి రామ్మూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎన్నారై రామిశెట్టి శ్రీనివాస్ మాతృమూర్తి శశికళద్వారా రూ.20వేలువిలువ చేసే టివి బహుకరించారు. అదేవిధంగా స్థానిక పెద్దలు, టిఆర్ఎస్ నాయకులు చావా వీరభద్రరావు విదా ర్యర్ధులకు అవసరమైన రూ.6 వేల విలువ గల నోటుపుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు, పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పత్తిపాటి రమ్యనాగరాజు, డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతల దాతృత్వం, గ్రామపెద్దల సహకారం మరువలేనదన్నారు. విద్యార్థుల కొరకు ఇక ముందు కూడా వారి సేవలను విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార క్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ తూళ్లూరి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు కుప్పాల రామ్మూర్తి, ఆదిమల్ల రవికిశోర్, రాచకొండ మాస్టర్ వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి సైదిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

చింతలపాలెం జనవరి 24 ప్రభాతవార్త



మండలపరిధిలోని నక్కగూడెంకు చెందిన ఎంపిటిసి చింతారెడ్డి సైదిరెడ్డి కోదాడ ఆస్పత్రిలో గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి గురువారం అతను ఉన్న ఆస్పత్రికి వెళ్లి పలకరించి చికిత్స విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి సంబంధించిన తగు జాగ్రత్తలు నక్కగూడెం ఎంపిటిసి సైదిరెడ్డి కి తెలిపారు.

# అరెస్టులు అప్రజాస్వామికం

అనంతగిరి, జనవరి 24 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉన్నదని ఎవరి భావాలైనా వ్యక్తీకరించుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని, దానిని రాజకీయ నాయకులు అభాసుపాలు చేస్తున్నారని సామాజిక కార్యకర్త కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఖండిస్తే బిఎస్పీ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఖండించారు.

# అక్రమ ప్రైవేట్ వాహనాల తనిఖీ

కోరుట్ల, ప్రభాతవార్త



ఆర్టీసీ, రవాణా సంయుక్తంగా పట్టణంలో అక్రమ ప్రయాణాలు సాగిస్తున్న ప్రైవేట్ వాహనాలపై తనిఖీ నిర్వ హించారు. కోరుట్ల-రాయికల్, కోరుట్ల - జగిత్యాల రూట్‌లలో సరి యైన పత్రాలు, ఫిట్‌నెస్ లేని, పరి మితికి మించి ప్రయాణీలకు తీసుకు వెళ్తున్న సుమారు 30వాహనాలు తనిఖీ చేయగా, అందులో 10వాహనాలు సీజ్ చేశారు. సుమారు రూ. 2లక్షల30వేల జరిమానాలు విధించినట్లు ఎంఈఐ రంజిత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, బస్టాండ్ కంట్రోలర్ ఎన్.కె.రావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్‌రావు, సీఆర్సీ రామ్మోహన్, తిరుమలరావు, లక్ష్మణ్, గోపాల్, శ్రావణ్, నౌనిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారి అవార్డును అందుకోనున్న మచ్చగిరి నరేందర్

రామగిరి, జనవరి24, ప్రభాతవార్త




రేపు కొత్తగూడేంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి యజమాన్యం నుంచి ఉత్తమ అధికారి అవార్డును రామగిరి మండలం లోని ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ప్రాజేక్టు అధికారి మచ్చ్యగిరి నరేందర్ అందుకో నున్నారు. వివరాల్లోకి వేళ్ళితే ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారుల్లో బెస్టు అధికారులను గుర్తించి అవార్డులనివ్వడం జరుగుతుంది. అయితే ఈసంవత్సరంలో రేపు జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియా పరిధిలోని ఓసిపి2 ప్రాజేక్టు అధికారిగా పనిచేస్తున్న మచ్చ్యగిరి నరేందర్‌ను యజోమాన్యం ఆర్జీ3 ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా గుర్తించింది. ఈక్రమంలో ఆయన అవార్డును అందుకోనున్నారు. ఏఎల్‌పి నుంచి అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ అదే విధంగా అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న కట్కూరి శ్రీకాంత్‌కి కూడా సింగరేణి యజామాన్యం రేపు నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బెస్టు అధికారి అవార్డును అందుకోనున్నారు. అదే విధంగా ఆర్జీ3,ఏపిఎలోని మారో ఏడుగురు ప్రసాద్, విష్ణుమూర్తి, మల్లయ్య, హిమ్రొద్దిన్, వెంకటేశ్వర్లు, రమేష్, కార్తిక్‌లు ఉత్తమ వర్క్‌మెన్లుగా ఆర్జీ3, ఏపిఎల జీయలం చేతుల మీదుగా సెంటీనరీ కాలనీలో అందుకోన ాన్నారు. ఈక్రమంలో ఆర్జీ3, ఏఎల్‌పి ఏరియా లోని వివిధ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆర్జీ3 ఏరియా టీబీజీకెఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, పర్శ బక్కయ్య, ఓసిపి2 ఐఎన్‌టీయూసీ ఫిట్‌సెక్రటరీలు మంగయ్య, ఉయ్యాల కుమార్ గౌడ్, ఏఐటీయూసీ ఎంఆర్సీ రెడ్డి, రవికుమార్, బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్, మామిడి స్వామిలు, హెచ్‌ఎంఎస్ నాయకులు సంతోషం వ్యక్తంచేసి అభినందనలు తెలిపారు.

# ఎంపీడీవోకు నిరసనగా మండల సభ ఎంపీటీసీల బహిష్కరణ

**-కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీపీ చంద్రయ్య ప్రకటన**

**-మండల సభను అధికార పార్టీ ఎంపీటీసీల బహిష్కరణ పై చర్చ**

**-కొంత కాలంగా ఎంపీడీవో పై అసహనం వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీలు**

**-సభ బహిష్కరణతో ఎంపీటీసీల అసంతృప్తి బట్టబయలు**

కోనరావుపేట,ప్రభావార్త


ఎంపీడీవో విధానాలు,నిర్ణయాలను నిరసనగా అధికార పార్టీ ఎంపీటీసీలు మండల సర్వ సభ సమావేశాన్ని బహిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంకు ఎంపీటీసీలు రాకుండా బహిష్కరణ చేయడం పై మండలంలో చర్చనీయాంశంగా మారింది. మంగళవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ సమావేశానికి ఎంపీటీసీల రాకపోవడంతో కోరం లేక సభను వాయిదా వేసినట్లు ఎంపీపీ చంద్రయ్యగౌడ్ ప్రకటించారు. తర్వాత సభను ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. కాగా అధికార పార్టీ ఎంపీటీసీలు సభను సజావుగా సాగించేందుకు సహకరించాల్సిన వారే సభను బహిష్కరించడం పై ఆటు అధికార పార్టీ లోనూ, మండలంలో చర్చగా మారింది. మండలంలో 12 ఎంపీ టీసీ స్థానాలుండగా, అందులో మూడు ఎంపీటీసీలు కాంగ్రెస్, బీజేపీ పార్టీ వారు ఉండగా, మిగితా ఎంపీ టీసీలు మాత్రం అధికార పార్టీకి చెందిన వారే ఉన్నారు. అందులో ఒకరూ ఎంపీపీ,మరోకరు వేములవాడ వ్యవ సాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఉన్నారు. అయితే ఎంపీడీవో రామకృష్ణ మాత్రం ఎంపీటీసీలకు మండల పరిషత్‌లో జరుగుతున్న పరిమణాల పై, తాను తీసుకునే నిర్ణయాల పై ఎలాంటి సమాచారం ఇస్తాలేదని, మండల సభ జరిగిన సందర్భాల్లో మాత్రం ఒక బుక్‌లెట్ మాత్రం ఇస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంపీటీసీల భాగస్వామ్యం ఉండాల్సి ఉండగా, పంచాయతీ కార్యదర్శులకు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పలుమార్లు ఎంపీడీవో దృష్టికి తీసుకవచ్చినట్లు వారు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయాలని కొంత మంది ఎంపీటీసీలు ఎంపీడీవో దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. గత మండల సర్వసభ సందర్భంగా సమావేశానికి హాజరైనా ఎంపీటీసీలు



ఎంపీపీ ఛాంబర్‌లో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపడితేనే సమావేశానికి వస్తామని మొండికి వేయడంతో ఎంపీపీ చంద్రయ్య సమక్షంలోనే ఎంపీడీవో రామకృష్ణ, బదిలీల ప్రక్రియ నోట్ ఫైల్ చేసి సంతకం చేసి అమలు చేయలేదని వారు వాపోయారు. ఈ విషయమై ఎంపీడీవో రామకృష్ణను 'వార్త' వివరణ కొరగా ఎంపీటీసీలో నాకు సంత్స సంబంధాలు మంచిగానే ఉన్నాయన్నారు. కొంతమంది ఎంపీటీసీలు తమ సొంత పనులకు వెళ్లడంతో రాలేదన్నారు. కార్యదర్శుల బదిలీలు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నా మాట వాస్తమే, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందన్నారు. ఎంపీటీసీలకు ఇచ్చే విలువ తాను ఎప్పుడూ ఇస్తున్నానని అన్నారు. నిధులు వస్తేనే ఎంపీటీసీలకు గ్రామాల్లో పనులు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాని ఎంపీటీసీల గౌరవం ఎప్పుడూ కాపాడుతున్నానన్నారు. వారు కూడా తనతో మంచిగానే ఉంటారని అన్నారు.

# కార్టూనిస్ట్‌కు బహుమతి

కోరుట్ల, ప్రభాతవార్త



ఉత్తమ అమెరికా తెలుగు సంఘం ప్రపంచ సాహిత్య వేదిక సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష రూపాయాల బహుమతులతో అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాషా, సంస్కృతీపై కార్టూన్ల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో రెండు రాష్ట్రాల నుండి రెండు వందల కార్టూనిస్ట్‌లు పాల్గొనగా, అందులో కోరుట్లకు చెందిన ధ్యావన్‌పల్లి శంకర్ కార్టూనిస్ట్ ఉత్తమ కార్టూన్ కేటగిరిలో బహుమతి లభించింది. విజయవాడలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు జడ్జీ దుర్గా ప్రసాద్ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటూ ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్టూన్ పోటీల్లో బహుమతి సాధించిన శంకర్‌ను పలువురు అభినందించారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి

**-వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత**

కోనరావుపేట,ప్రభావార్త



నిరుపేదలకు మెరుగైనా వైద్య సేవల కోసం సీఎం సహాయ నిధి నిలిస్తుందనీ వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలోనే సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అందుకే నిరుపేదలకు ఖరీదైనా వైద్య సేవలందించేందుకు సీఎం సహాయ నిధి ద్వారా నిధులను కేటాయిస్తున్నారని అన్నారు. గ్రామానికి చెందిన గాజర్ల ప్రశాంత్ రూ.16 వేలు,తాళ్లపల్లి కల్పనకు రూ.50 వేలు చెక్కులను అందజేశారు. ఈ నిధులకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్మన్ నాల్యకొండ అరుణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మెరుగు లక్ష్మన్‌గౌడ్,వంగపల్లి శ్రీనివాస్,నిసాని రవీందర్, రాజు,భూమయ్య,గంగాధర్, రత్నం,ప్రసాద్, పోచయ్యలు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నుస్తులాపూర్ ప్రైమరీ స్కూల్ లో అంగన్‌వాడీ చిన్నారులకు 50వేల విలువ గల యూనిఫాం, టై, బెల్టులు, బూట్లు ఆట సామాగ్రి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ రావుల రమేష్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఎంపిపి కొత్త తిరుపతి రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు, తాజోద్దిన్, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**-- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల పోరండ్ల గ్రామంలో సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో రెండు రోజుల పోరండ్ల క్రికెట్ లీగ్ పోటీలను మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహిస్తుందని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నెర సతీష్, వార్డు సభ్యులు గడ్డం స్వప్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ కస్తూరిబా పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీలు పాటలు, నృత్యాలతో ప్రదర్శనలు ఇచ్చారు. అంతేకాకుండా ఆడపిల్లలకు చదువు, బాల్య వివాహాలపై వ్యాసాలు వ్రాయడం జరిగింది. అనంతరం గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్ బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలు, నిరోధక చట్టం పై వివరించారు. పాఠశాల ప్రత్యేక అధికారి లావణ్య, ఏఎన్ఎం తిరుమల, హోంగార్డ్ ఉమతో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులు

నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త

మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు – మన బడి కింద నిధులు మంజూరు కావడంతో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పాఠశాలల్లో భవనాల మేజర్, మైనర్ మరమ్మత్తులు, బాలురు, బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. బృందావనపురం, సిరిపురం, ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు – మన బడి పనులు పూర్తి కావస్తున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పనులతో పాఠశాలలకు మహర్దశ కలుగుతుంది. గతంలో భవనం పైపెచ్చులు ఊడి అధ్వాన్నంగా తయారయ్యాయి. వర్షం వస్తే కురవడంతో విద్యాభోధన ఇబ్బందిగా మారింది. టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. అదే విధంగా సిరిపురం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, వల్లాపురంలో రెండు ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాల, నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల, రామాపురం ప్రాథమిక పాఠశాల, తెల్లబెల్లి, రత్నవరం ప్రాథమిక పాఠశాల, తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి పనులు వేగవంతమయ్యాయి.



వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులన్నీ పూర్తిగావించి ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచిస్తున్నారు. మన ఊరు – మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలగనుంది.

# నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

కోదాడ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త



వ్యాపారులు, దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద కొత్తగా దుకాణం ఏర్పాటు చేసి మాంసం విక్రయాలు జరుపుతున్నారని మాతానగర్ ప్రజలు మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ కమీషనర్ సంఘటనా స్థలానికి చేరుకుని సదరు మాంసం దుకాణాన్ని బంద్ చేయించారు. నేటి నుండి మటన్ మార్కెట్‌లో, దేవాలయానికి దూరంలో మాంసం విక్రయించుకోవాలని సూచించారు. లేని పక్షంలో నిబంధనల ప్రకారం దుకాణం సీజ్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబం ధనలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ పిచ్చయ్య, ఏఈ వరుణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ సిబ్బంది, నరమనేని శ్రీనివాస్, సరోజన, నాగేశ్వరరావు, నారాయణ, రాము, నర్సింహరావు, ఖాజా, వీరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అరెస్టు

అనంతగిరి, జనవరి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ రెవిన్యూలో కోదాడ మున్సిపాలిటీ వారిచే ఏర్పాటు చేయబడిన డంపింగ్ యార్డును తొలగించాలని గ్రామ ప్రజలు ఈ నెల 16వ తేదీన ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. అధికారుల హామీతో 20వ తేదీన మరోమారు మున్సిపల్ కమీషనర్ హామీతో గ్రామస్తులు ధర్నాను ఉపసంహరించుకోగా మండల స్థాయి నాయకులు ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యేకు విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో చర్చించి డంపింగ్ యార్డు దగ్గరకు రావాలని కోరగా ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్



డంపింగ్ యార్డును పరిశీలించే క్రమంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయడంతో సోషల్ మీడియా వేదికగా బిఎస్పీ నాయకులు, పలువురు ఖండించారు. సోషల్ మీడియాలోని పోస్టులను ఆధారంగా చేసుకుని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతగిరి పోలీస్ స్టేషన్‌లో బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్, షేక్ షర్మిళతో పాటు మరొకరిపై కేసు నమోదు చేసి మంగళవారం అరెస్టు చేశారు. ఈ అరెస్టులను ఖండిస్తూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఈ దుశ్చర్యను ఖండిస్తూ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ట్విట్టర్ వేదికగా కెసిఆర్‌ను డిమాండ్ చేశారు.

# భక్తిశ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలను జరుపుకోవాలి

కోదాడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ ఖాజానగర్ దర్గాలో ఈ నెల 28, 29 తేదీలలో జరిగే ఉర్సు ఉత్సవాలకు రావాల్సిందిగా ఎంపీపీ చింతా కవితారెడ్డికి ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి కవితారెడ్డి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు జరుపుకోవాలని, వ్యక్తిగతంగా కూడా ఈ ఉర్సు ఉత్సవాలు నిర్వహణకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భక్తిశ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఆసిఫ్ అలీ, గ్రామశాఖ అధ్యక్షుడు మహ్మద్ సలీం, ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

కోదాడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎంపిపి చింతా కవితారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో దళితవాడల్లో పర్యటించిన ఆమె వీధి వీధి కలియతిరుగుతూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వారికి ఉన్న సమస్యలను ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలను ఎంపిపి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి కవితారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని దళిత వాడల్లో ఉన్న సమస్యలన్నింటిని యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తానని అవసరమైన చోట సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణం, విద్యుత్, తాగునీరు, పారిశుద్యం, సమస్యలు వంటి ఏళ్ల తరబడి పేరుకుపోయి అపరిష్కృతంగా ఉన్న పనులకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ



అధ్యక్షుడు మహ్మద్ సలీం, వార్డు సభ్యులు నాగయ్య, కలకొండ మల్లీశ్వరి, డీలర్ నాగయ్య, కుక్కడపు బుచ్చయ్య, పెరుమాళ్ల ప్రభాకర్, గొర్రెముచ్చు సిద్దయ్య, పల్లి పుల్లారావు, మాదాసు శ్రీను, సత్యంరెడ్డి, పచ్చిగోళ్ల రాంబాబు, చుక్కా బ్రహ్మం, గుండు తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిర్వహణ ఏర్పాట్ల పరిశీలన

నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో నేడు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైద్యాధికారి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. పరీక్షల నిమిత్తం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, కార్యదర్శి శ్యామ్‌కుమార్, వైద్య సిబ్బంది రాధ, మహేశ్వరి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొక్కిరేణిలో పశువుల గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరం


మునగాల, జనవరి 24 ప్రభాతవార్త



మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో మంగళవారం జిల్లా పశు వైద్యశాఖ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాన్ని నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు సంబంధించి 56 పశువులకు, వివిధ వ్యాధులకు సంబంధించిన 76 పశువులకు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ, డాక్టర్లు భాస్కర్, హరిత, రవికుమార్, అఖిల, పశు వైద్య సిబ్బంది రవి, శ్రీనివాస్, గోపాలమిత్రలు సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సేవలు అభినందనీయం

మునగాల, జనవరి 24 ప్రభాతవార్త




వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని ఎంఈవో సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం ప్రభుత్వ పాఠశాలలోని 108 మంది విద్యార్థులకు వాసవి క్లబ్ గ్రేటర్ వారికి ఆధ్వర్యంలో టై, బెల్టులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఉన్న విద్యార్థులకు కూడా ఇలాంటి సేవలు చేయడానికి ముందుంటామని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపర్తి మణికంఠ, పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాసరావు, చిల్లంచర్ల శ్రీనివాసరావు, వజ్రపు మణిదీప్, ఆర్యవైశ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి సుధాకర్‌గౌడ్

బీబీనగర్, జనవరి 24 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని మీది తండా గ్రామ పంచాయతీలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాల్లో కంటి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన ఉచిత కంటి అద్దాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దిరావత్ బీమ్లా నాయక్, గ్రామ సర్పంచు ధరావత్ జయమ్మ వెంకటేశం, ఉప సర్పంచు దిరావత్ పాండు, కొండమడుగు పిహెచ్‌సి



వైద్యాధికారిణి డా॥ఇందిరా, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# బీబీనగర్ ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహార్

బీబీనగర్, జనవరి 24 ప్రభాతవార్త

బీబీనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైల్వే స్టేషన్ ఎదురుగా వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ పాల్గొని మాట్లాడుతూ బీబీనగర్ ఒక అతిపెద్ద గ్రామ పంచాయతీ అని, హైద్రాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై రాజదానికి కూతపెట్టు దూరంలో ఉందన్నారు. వచ్చిపోయే ప్రయాణికులకు బస్టాండ్‌కు వెళ్లాలంటే హైవే దాటి నడుచుకుంటూ వెళ్లాలన్నారు. కానీ జాతీయ రహదారిపై వాహనాలను అతి వేగంగా వస్తున్న క్రమంలో బస్టాండ్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న ఎంతో మంది ప్రయాణికులు, ప్రజలు మృత్యువాత పడ్డారన్నారు. బస్టాండ్ వద్ద నిత్యం 16 గ్రామాలకు చెందిన విద్యార్థులు, ప్రజలు, రైతులు భువనగిరికి, ఇటు హైద్రాబాద్‌కు వెళ్తుంటారు. నిత్యం ప్రణాళను అరచేతుల్లో పెట్టుకుని రోడ్డు దాటాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు చొరవ తీసుకుని ప్రయాణికులు పడుతున్న బాదలను పరిష్కరించేలా ఫ్లై ఓవర్ బ్రీడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. అదే విధంగా రైల్వే స్టేషన్‌లోపలి నుంచి దాసరి వాడ



యూనియన్ బ్యాంకు వెనుక నుంచి ప్రభుత్వం నడుస్తున్న ప్రైయివేట్ ప్లాట్‌లో నుంచి కాకుండా పక్కన ఉన్న ప్రభుత్వ సిసి రోడ్డుకు అనుకుని ఉన్న రైల్వే గోడ గుండా దారి తీయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీబీనగర్ ప్రజలను ఏకం చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట శ్రావణ్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశంగౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేస్, జిల్లా యూత్ అధ్యక్షులు లింగాచారి, నాయకులు బాల శంకర్, సాయి నివాస్, రాకేష్, సోహైల్, జుబైర్, రషీద్, అజర్, ఇస్మాయిల్, రఫిక్, అహ్మద్, హుస్సేన్ తదితరులున్నారు.

# బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన

చిట్యాల రూరల్, జనవరి 24 ప్రభాతవార్త

బాలికలు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని పలువురు పేర్కొన్నారు. మండలంలోని వేంబావి, ఎలికట్టె, పేరేపల్లి, ఆరెగూడెం, పెద్దకాపర్తి, ఏపూర్ గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు అవగాహన సదస్సులను నిర్వహించారు. అనంతరం గోడప్రతులను ఆవిష్కరించారు. విద్యార్థినిలు, తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిన్నతనంలోనే బాల్య వివాహాలు చేయడం వలన భవిష్యత్‌లో మహిళలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదాలు ఉన్నాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాజంలో ఆడ, మగ బేధాలు కొంత మేరకు తగ్గాయని దీన్ని పూర్తిగా రూపుమాపాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిదని, ఆడపిల్లను బతకనివ్వాలని, వారికి బతుకునివ్వాలన్నారు. నేటి సమాజంలో అమ్మాయిలపై వివక్ష చూపకుండా వారిని చదివిస్తూ ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణించగలరని స్పష్టం చేశారు. ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు 1098 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాధు చేయాలన్నారు. మహిళా హెల్ప్‌లైన్ 181కు కూడా ఫోన్ చేసి ఫిర్యాధు చేయవచ్చనా న్నరు. వేంబావి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు




ధనమ్మ, నాగమణి, ఎలికట్టెలో అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, సరిత, పేరేపల్లిలో ఉపాధ్యాయులు సులోచన, సత్తయ్య, సైదులు, అంగన్‌వాడీ టీచర్లు నవనీత, కవిత, సహాయకురాలు ముత్తమ్మ, జ్యోతి, పెద్దకాపర్తిలో ప్రధానోపాధ్యాయులు బుగ్గోజు రామలింగాచారి, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, కవిత, గీత, ఏపూరులో ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల రూరల్, జనవరి 24 ప్రభాతవార్త

నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకుపాఠశాల తెలుగు భాషోపాధ్యాయుడు గుంటి మల్లిఖార్జున్ స్వంత డబ్బులతో కొనుగోలు చేసిన స్టడీ మెటీరియల్స్‌ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్‌రెడ్డితో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకుని పదవ తరగతిలో 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు భిక్షంరెడ్డి,



శీనయ్య, రవీనా, శ్రీరాములు, మల్లిఖార్జున్, అప్రోస్ బేగం, ధర్మేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాలాజీనగర్‌తండా దేవాలయంలో కొబ్బరికాయల వేలం పాట

పెద్దఅడిశర్లపల్లి,జనవరి24,ప్రభాతవార్త:



పిఏపల్లి మండలంలోని బా లా జీనగర్‌తండా గ్రామంలోని శ్రీ వెంక టేశ్వరస్వామి వారి 51వవార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈ నెల 25నుండి 29వ తేదీ వరకు అనగా వారం రోజుల పాటు ఉత్సవాలకు సంబందించినకొబ్బరి కాయల వేలం పాటు 25వ తేదీన 4 గంటల సమయంలో వేళం నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటి చైర్మన్ మేగావత్ బన్సిలాల్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బాలాజీ వెంకటేశ్వర్ స్వామి బ్రహ్మోత్సవాలలు సందర్భంగా బాలాజీనగర్‌తండాలోని స్వామి వారి దేవస్థానం ఆలయంలో ఉదయం డేరా కార్యక్రమం సాయంత్రం కొబ్బరి కాయల వేలం పాట నిర్వహించడం జరుగుతుంది, మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని వేలం పాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అనాధ ఆశ్రమంలో ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, జనవరి 24 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలో భారత రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు మద్దిరాల రవిచంద్ర జన్మదిన వేడుకలను రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అనాధ ఆశ్రమంలో హోమం నిర్వహించారు. చైర్ పర్సన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఎంపీ జన్మదిన కేక్ కట్ చేశారు. అనాధలకు అన న్దానం చేశారు. ఎంపీని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనాధ ఆశ్రమానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వేడుకల్లో మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నారాయణపురం జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, నాయకులు బొడిగె బాలక్రిష్ణగౌడ్, తాడూరి పరమేష్, బత్తుల స్వామి, లచ్చమ్మగూడెం సర ్పంచు జెన్నాయికోడె అలివేలు తదితరులున్నారు.

# శివ దీక్షా పరులకు అన్నదానం



చౌటుప్పల్, జనవరి 24 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన శివ దీక్షా శిభిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు ఉప్పరగోని అంజయ్య-సుగుణమ్మల దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింహా, దోటి రమేష్, తిగుళ్ల వెంకటేశం, వెంకటరమణ, బీమగోని శ్రీరాములు, రమేష్, శ్రీను, నరసింమా, గజేంద్ర, సత్తయ్య, రాములు, ముప్పిడి కృష్ణ, ప్రధాన అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

హాలియా, ప్రభాతవార్త జనవరి 24:



హాలియా పట్టణంలో బీసీ బాల, బాలికల కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల అంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం అనుముల మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హాలియా పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారని వసతి సౌకర్యం లేకపోవడంతో బస్సుల్లో కళాశాలకు వస్తున్నారని దీంతో ప్రమాదీల భారీపడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాలియా పట్టణంలో బీసీ బాల, బాలికల హాజ్టళ్ళ/ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మోర మధుయాదవ్, నకినబోయిన సతీష్, జోగు రమేష్, అన్నెబోయిన కొండల్, నల్లగంతుల యాదగిరి, పామనగుండ్ల లాలయ్యగౌడ్, అనిల్‌గౌడ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌టీ కరెంటు స్థంబాన్ని వెంటనే స్థాన మార్పిడి చేయాలి

హాలియా, ప్రభాతవార్త జనవరి 24:



హాలియా మున్సిపాలిటీ 6వ వార్డు బొడ్రాయి బజార్ వెనుక ఉన్నటువంటి కల్వర్టు వద్ద ఉన్న ఎల్‌టీ కరెంటు స్థంబాన్ని వెంటనే స్థాన మార్పిడి చేయాలని వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి రాజారమేష్‌యాదవ్‌లు అన్నారు. మంగళవారం కరెంటె ఏఈఏడాతా జ్యోతికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బొడ్రాయిబజార్ వెనుక ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల, కళాశాల, డిగ్రీ కళాశల, కస్తూర్బా గాంధీ పాఠశాల, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల స్మశాన వాటిక, గంగమ్మగుడిలకు వెళ్లే రహదారిలో ఉన్నటువంటి కల్వర్టు కుంగిపోయిందని మున్సిపాలిటీ తీర్మానం చేసి అమోదం పొందినదని కానీ ఇక్కడ ఎల్‌టీ కరెంటు స్థంభం ఉండడం వల్ల నిర్మాణం చేపట్టడం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. వెంటనపే కరెంటు అధికారులు స్పందించి ప్రాంత ప్రజల విద్యార్థిని విద్యార్థుల అవసరాల దృష్ట్యా త్వరగా ఎల్‌టీ స్థంబాన్ని వేరే చోటకు మార్చాలని వినతి పత్రంలో కోరారు.

## మీ సమస్యను పరిష్కరిస్తా దీక్షను విరమించండి

హాలియా, ప్రభాతవార్త జనవరి 24:



చెన్ను అరుణ గోవిందరెడ్డి దంపతులు చేపట్టిన అమరణ నిరాహార దీక్ష రెండో రోజు చేరుకున్నది ఇలాంటి న్యాయమైన పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి సంఘం అండగా ఉంటుందని ఈసంఘ నాయకులు వంద మంది వచ్చిమద్దతు తెలిపారు. ఈసందర్భంగా సంబంధింత టీపీవో విష్ణువర్ధన్‌రెడ్డి ఫోన్‌లో తక్షణమే సమస్య పరిష్కామిన హామీ ఇచ్చి దీనికి కారణం అయిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో హాలియా సీఐ గాంధీనాయక్, అనుముల మండల ఎంపీడీవో లక్ష్మీలు నిమ్మరసంతో దీక్ష విరమింపచేశారు. కోర్టు అర్డర్ నాలుగు వారాలు గడువు ఉందని నాలుగు వారాల అనంతరం తప్పక బాటను క్లీయర్ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయు ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, ఐద్వా సీనియర్ నాయకురాలు గంగారాధమ్మ, జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, కారంపూడి ధనమ్మ, పొదిల వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల లేనిదే మనుగడ లేదుః ఎంపీపీ సుమతిపురుషోత్తం

హాలియా, ప్రభాతవార్త జనవరి 24:



ఆడపిల్ల లేనిదే మనుగడ లేదని ఇది అందరూ తెలుసుకోవాల్సిన విషయమని అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా హాలియాలోని బీసీ, బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. విద్యార్థినులు చదువే లక్ష్యంగా ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థినులతో మాట ముచ్చట చేసి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల యజమాన్యం ఎంపీపీ సుమతిపురుషోత్తంను శాలువాలతో ఘనంగా సన్మానించాఉ. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బైరెడ్డి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థులకు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయిః ఎస్.ఐ.



హాలియా, ప్రభాతవార్త జనవరి 24:

విద్యార్థులకు క్రీడలు స్నేహాభవాన్ని పెంపొందిస్తాయని హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులతో కబడ్డీ ఆడి ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ మహ్మద్ అలీ, ఉపాధ్యాయులు నూకల సతీష్, గుండు రాజు, అవుల చంద్రశేఖర్, నరేష్, కార్తీక్, మధుసూదన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో బీసీ బాల,బాలికల వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

హాలియా, ప్రభాతవార్త జనవరి 24:

హాలియా పట్టణంలో బీసీ బాల, బాలికల కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల అంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం అనుముల మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హాలియా పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారని వసతి సౌకర్యం లేకపోవడంతో బస్సుల్లో కళాశాలకు వస్తున్నారని దీంతో ప్రమాదీల భారీపడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాలియా పట్టణంలో బీసీ బాల, బాలికల హాజ్టళ్ళ/ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మోర మధుయాదవ్, నకినబోయిన సతీష్, జోగు రమేష్, అన్నెబోయిన కొండల్, నల్లగంతుల యాదగిరి, పామనగుండ్ల లాలయ్యగౌడ్, అనిల్‌గౌడ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నుంచి వ్యాపారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలి

చౌటుప్పల్, జనవరి 24



ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి వృత్తి వ్యాపార లైసెన్సు తీసుకోకుండా, జారీ చేసిన నోటీసులను తీసుకుని నేటి వరకు లైసెన్సులు పొందక అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తున్న బాలాజీ స్వీట్ హౌజ్-2, సింగీత మొబైల్ షాపులను మంగళవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ఇప్పటికైనా ప్రతిఒక్కరు ట్రేడ్ లైసెన్సు పొందాలన్నారు. ఈ దాడుల్లో ఇన్‌చార్జీ సానిటరీ ఇన్స్‌పెక్టర్ హనుమాన్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లింగయ్య, బిల్ కలెక్టర్లు శ్యామ్, మల్లికార్జున్, జవాన్లు, సిబ్బంది తదితరులున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జె. శ్రీనివాసులు ప్రజలకు సూచించారు. మంగళవారం ఆయన కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. కంటి పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల వైద్యాధికారి కిరణ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గారెడ్డి, వైద్య సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిని తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించాలిః



### డిప్యూటీ డీఎంహెచ్‌వో

హాలియా, ప్రభాతవార్త జనవరి 24:

అశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కేశ రవి అన్నారు. మంగళవారం అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ అఫీసర్ రామకృష్ణ, కంటి వెలుగు మెడికల్ అఫీసర్ నితిన్, మెడికల్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగరాజు, సుదర్శన్, సైదులు, మున్వర్, కంటి సైదమ్మ, సరోజ, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల గోడలపై చిత్రాల ఏర్పాటు



*తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో ప్రభుత్వపాఠశాలలో ప్రహరీ గోడలపై గుండె, నరాలకు సంబంధించిన చిత్రపటాలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడురామచంద్రంగౌడ్ మాట్లాడుతూ గుండెకు, నరాలకు సంబంధించిన చిత్రాలను పెయింటింగ్‌తో వేయించడం వలన వి ద్యార్థినీ, విద్యార్థులు సులభంగా గుర్తించేందుకు వీలుంటుందన్నారు. ఈ చిత్రాలను దాత కె.లక్ష్మణ్ వేయించారనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అయిత శ్రీను, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్‌క్లబ్ సభ్యులు కృష్ణమాచారి, కందుకూరి లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యా యయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలురతోపాటు బాలికలను సమానంగా చూడాలి



*తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త*

బాలురతోపాటు బాలికలను సమానంగా పెంచాలని మార్పు సొసైటి బాధ్యులు పోరెళ్ల విప్లవకుమార్ అన్నారు. అ ంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో వారు మాట్లాడుతూ సమాజంలో ఆడ పిల్లపై చిన్నచూపు ఉందని, దీనిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఇప్పటికే అమ్మాయిల శాతం తగ్గిందని, ఆడ పిల్లలను బాధ్యతగమగవారితో సమానంగా చూసుకోవాలన్నారు. సమాజంలో మార్పు తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో రోజు రోజుకు అమ్మాయిలపై అఘాయితా ్యలు పెరిగిపోతునా ్నయని వీటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మాయిల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని సూచించారు. అనంతరం మహిళలతో అమా ్మయిని అబ్బాయితో స

# ఉచిత ఆరోగ్య గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

*నేరేడుచర్లరూరల్ జనవరి 24 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామపంచాయితీలోని పశువైద్యశాలలో మంగళవారం ఉచిత ఆరోగ్య గర్భ కోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని గ్రామసర ్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి,ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్యలు ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో 21 దూడలకు నట్టల నివారణ మందును తాపించారు. 24 ఆవులకు, గేదెలకు గర్భకోశ వ్యాధికి సంబంధించిన చికిత్స చేశారు. 47 పశువులకు వైద్యసేవలు అందించినట్లు మండల పశువైదా ్యధికారిబి.రవినాయక్, ఎ.సుధాకర్‌నాయక్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లబోయిన వెంకటి, పశువైద్య సిబ్బంది నర్సి ంహాచారి, సబేదా, భాస్కర్, స్వప్న, రామయ్య, రైతులు కర్నాటి మురళి, నర్సి ంహారావు, సైదులు,శ్రీను, బుర్రి గురవయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు. మానంగా భావిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో రజిత, రేవతి, గంగ, సరిత, సంధ్యారాణి, దుర్గ, మౌనిక, పద్మ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం




*తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త*

బాలికల దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార ్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎండి.ఖైరున్నీసా,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ ్స తదితరులు పాల్గొన్నారు.

# తొండలో కంటి వెలుగు కార్యక్రమం



*తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయితీలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్నిఆ గ్రామ సర్పంచ్ నెమరుగొముల శాతవాహనరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చెపా ్పరు. ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకొని అవసరమైనవారు అద్దాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార ్యక్రమంలో గోపాల్‌రెడ్డి, ఇక్బాల్, గ్రామపంచాయితీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, వైద్యసిబ్బంది, ఆశా కార ్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్ను చెల్లించని వారి నల్లా తొలగింపు

*తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీపరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజినీ రాజశేఖర్, మున్సిపాల్టీ కమీషనర్ దండు శ్రీను ఆదేశాల మేరకు మున్సిపాలీ ్ట పరిధిలోని ఇంటి పన్ను చెల్లించని ఇంటి యజమానులకు రెండు నోటీసులిచ్చి వారి గణన అయిపోయిన వారికి నల్లా కనెక్షన్‌ను మున్సిపల్ సిబ్బంది సహాయంతో మంగళవారం 2, 3, 4 వార్డులలో నల్లా కనెక్షన్ తొలగించారు. ఇంటి పన్ను చెల్లించని వారి నల్లాల కనెక్షన్లను తొలగిస్తామని చెపా ్పరు. నల్లా కనెక్షన్ తొలగింపు కార్య క్రమం మార్చి 31 వరకు కొనసాగుతుందని సిబ్బంది తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఇన్స్‌రెన్స్ క్లైమ్



*హాలియా, ప్రభాతవార్త జనవరి 24:*

ప్రమాదంలో మే నెలలో మృతి చెందిన సురభి శ్రీనివాస్, జూన్ నెలలో మృతి చెందిన జనకల నగేష్ కుటుంబాలకు 2 లక్షల ఇన్స్ రెన్స్ క్లైమ్ అయినట్లు అనుముల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఉర్లగొండ వెంకటయ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో క్లైమ్ లెటర్‌ను ప్రగతి భవన్ కార్యాలయం నుంచి తీసుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో ఎమ్మెల్యే నోముల భగత్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి క్లైమ్‌కు సంబంధించిన పత్రాలను ప్రగతి భవన్‌కు పంపించారు. తెలంగాణ భవన్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్‌చార్జ్ భరత్‌కుమార్, సురభి మంగమ్మశ్రీను, జిలకల పద్మనగేష్‌కు క్లైమ్ పత్రాలను అందజేశారు. వారి వెంట కొత్తపల్లి వార్డు మెంబర్ గార్లపాటి ఎల్లయ్య, కొత్తపల్లి గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులు నర్సి ంగ్ శ్రీనులు ఉన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

*నేరేడుచర్లటౌన్ జనవరి 24 ప్రభాతవార్త*



రైతులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని ఐచర్ ట్రాక్టర్ ఏరియా మేనేజర్ రవికుమార్, శ్రీగణేష్ ఐచర్ ట్రా ్టక్టర్ షోరూమ్ డీలర్ పొల్ల నర్సి ంహారావులు అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని శ్రీగణేష్ ఐచర్ ట్రాక్టర్ షోరూమ్‌లో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మఠంపల్లి, పెన్‌పహాడ్ మండలాల వినియోగదారుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికపుడు అధునాతన టెక్నాలజీతో ట్రాక్టర్లను తయారు చేసు ్తన్నామని రైతులు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ సమావేశంలో టిఎం కార్తీక్, సర్వీస్ ఇంజనీర్ రామ్మోహన్, షోరూం మేనేజర్ మల్సూర్, భాస్కర్‌రావు, శంకర్, రాంబాబు, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయస్వామి జయంతి



*నేరేడుచర్లటౌన్ జనవరి 24 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ మార ్కండేయస్వామి జయంతిని మంగళవారం పద ్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చౌరస్తా వద్ద ఉన్న మార్కండేయస్వామి చిత్రపటానికి పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ జడ్‌పిటిసి ముశం నర్సి ంహ, మహిళ రాష్ట్ర కార్యదర్శి నక్క రమాదేవి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యుగేందర్, నక్క శ్రీనివాస్,సోమశేఖర్, ఉపేందర్, నాగరాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్ హమాలీల రేట్లు కై స్పందించిన రైస్‌మిల్లు యాజమాన్యం

హుజూర్‌నగర్ జనవరి 24 ప్రభాతవార్త

పట్టణంలోని రైస్‌మిల్ హమాలీలకు, రైస్ మిల్లర్ల యజమానులకు హమాలీల రేట్ల పెంపుదలకై మంగళవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో చర్చలు జరిగిన అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరరా వు మాట్లాడుతూ కార్మికులు ఇచ్చిన డిమాండ్లపై యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని, హమాలీల రేట్లను పెరుగుతున్న జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో రేట్లు పెంచాలని ఆయన కోరారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నేడో రేపో పెరగనున్న కరెంట్, ఆర్టీసి ఛార్జీలు సామాన్యులు ప్రయాణించలేని స్థితిలో ఉన్నాయని, పల్లెల్లో వ్యవసాయంమీద ఆధారపడిపని చేసే కూలీ లకు కోతలు, నాట్లు,కలుపులు పనులు లేకుండా పోయాయి. పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలసలు పోయినా పని దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీస అవసరాలు విద్య, వైద్యానికి నోచుకోని స్థితి మనముం దు ఉంది. అందుకే కార్మికుల కనీస అవసరాలైనా తీర్చుకునే విధంగా పని కల్పించి వేతనాలు పెంచి కార్మికులను దుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కార్మికవర్గ నాయకులు



కాశి అజయ్, పొర్లనబోయిన గురవయ్య, పెదనాగేశ్వరరావు, పటేల్, ముఖేశ్, చినసాగేశ్వరరావు, రాజు, వీరయ్య, రవి, రైస్‌మిల్లర్స్ యజమాన్యం నుండి అధ్యక్షు డు పొలిశెట్టి నర్సింహారావు, గజ్జి ప్రభాకర్, అప్పారావు, కుక్కడపు కోటేశ్వరరావు, దొంగరి వెంకటేశ్వర్లు, ఒరుగం టి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, కామిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదవరంలో మెగా పశువైద్య శిబిరం

మేళ్లచెరువు జనవరి 24 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదవరం గ్రామంలో మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ వారి సారథ్యం లో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. గొర్రెలు, మేకలు, పశువులు సుమారు 2వేల శాల్లకు ఉచితంగా మం దులు, వైద్యం అందజేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పశువైద్యాధికారి డా.శ్రీనివాసరావు, ప్లాంట్ హెడ్ శ్రీనివాస రావు, జగన్నాధరావు,





డా.నాగేశ్వరరావు, సునిత బాలరాజు, కొండల్‌రావు, అబ్బాస్, డా.ఉషారాణి, డా.శ్రీనివాసరెడ్డి, గురవారెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, వైద్యసిబ్బంది, పరిశ్రమ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కంటివెలుగు వైద్య పరీక్షలు: డాక్టర్ శిరీష

మిర్యాలగూడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త



2వ విడత కంటి వెలుగు కార్యక్రమంలో ముమ్మరంగా కొనసాగుతున్నట్లు వైద్యాధికారిణి డాక్టర్ శిరీష అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు 510మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 150మందికి ఉచితంగా అద్దాల పంపిణీతో పాటు 95మందికి శస్త్రచికిత లకు సిఫారు స్ చేసినట్లు తెలిపారు.18ఏళ్ల పైబడిన వారందరు కంటి సమస్యతో బాధపడుతుంటే సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బ ందికి సమాచారం అందించి శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. స్థానిక రైతువేదికలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం ఈనెల 27 వరకు ఉంటుందని, దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అపాబ్లిక్ అధికారి శ్రీకర్ సూపర్‌వైజర్ రాంబాబు, ఎఎన్ఎంలు చైతన్య, డిఇఒ రోజా, ఆశాకార్యకర్తలు నాగలక్ష్మి, రాజేశ్వరి, అంబికా, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మృతదేహం లభ్యం

మిర్యాలగూడ క్రైం, జనవరి 24 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామ శివారులోని అవంతీపురం స్మశానవాటిక వద్ద బి-2 కెనాల్‌లో మంగళవారం మహిళ మృతదేహం లభించినట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం మహిళ గత కొద్ది రోజులుగా యాద్గార్‌పల్లి గ్రామంలో బిక్షాటన చేస్తున్నట్లు తెలిసిందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చేపలు వేటకు వెళ్లి వ్యక్తి మృతి

మిర్యాలగూడ క్రైం, జనవరి 24 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అలగడప గ్రామానికి చెందిన గంగయ్య(58) మంగళవారం మృతి చెందాడు. చేపలు పట్టుట వృత్తిగా కలిగియున్న గంగయ్య తెల్లవారుజామున తన కొడుకు వెంకన్నతో కలిసి అలగడప మూసీలో చేపలు చేపట్టేందుకు వెళ్లాడు. ఒక్కసారిగా గుండెనొప్పి రాగా ఇంటికి తీసుకొచ్చిన కుటుంబ సభ్యులు స్థానిక ఆర్ఎంపికి చూపించగా గంగయ్య అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులున్నారు. కుమారుడు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.ఉమాపతి తెలిపారు.

## వైకుంఠదామం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

మిర్యాలగూడ రూరల్, అగస్టు 24 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం షాబునగర్‌లో రూ.5.50కోట్ల నిధులతో నిర్మిస్తున్న వైకుంఠదామం పనులకు మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ప్రజారోగ్యశాఖ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, నాయకులు నాగార్జునాచారి, శ్రీనివాస్‌గౌడ్, బాసాని గిరి, షేక్ జావిద్, బంటు రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మాజీద్, లింగారెడ్డి, వజ్రం, శ్రీధర్, డిఇ సాయిలక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

తక్కెళ్లపాడ్(మిర్యాలగూడ రూరల్),జనవరి 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. మాజీ సర్పంచ్ గుండా నరేందర్‌గౌడ్ అధ్యక్షతలో జరిగిన ఎన్నికలో గ్రామపార్టీ గౌరవ అధ్యక్షులుగా గుండా శ్రీనివాస్‌రావు, అధ్యక్ష, కార్యదర్శులుగా దొంతగాని బిక్షం, కారింగుల అంజయ్య, ముఖ్య సలహాదారులు పాలడుగు రమేష్, నర్సింగ్ రామయ్య, ఉపాధ్యక్షులుగా అంద్రయ్య, గాదె శ్రీనయ్య, కార్యవర్గ సభ్యులుగా చౌగాని వెంకన్న, జనార్ధన్, జానయ్య, వసంతం, సైదులు, వినయ్, మణి, సైదులు తదితరులను ఎన్నుకున్నారు.

# ఉచిత ఆరోగ్య గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

నేరేడుచర్లరూరల్ జనవరి 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామపంచాయితీలోని పశువైద్యశాలలో మంగళవారం ఉచిత ఆరోగ్య గర్భ కోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని గ్రామసర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి,ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్యలు ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో 21 దూడలకు నట్టల నివారణ మందును తాపించారు. 24 ఆవులకు, గేదెలకు గర్భకోశ వ్యాధికి సంబంధించిన చికిత్స చేశారు. 47 పశువులకు వైద్యసేవలు అందించినట్లు మండల పశువైద్యాధికారిబి.రవినాయక్, ఎ.సుధాకర్‌నాయక్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లబోయిన వెంకటి, పశువైద్య సిబ్బంది నర్సింహాచారి, సబేదా, భాస్కర్, స్వప్న, రామయ్య, రైతులు కర్నాటి మురళి, నర్సింహారావు, సైదులు,శ్రీను, బుర్రి గురవయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి

దామరచర్ల జనవరి 24 ప్రభాతవార్త



దామరచర్ల మండలకేంద్రంలో మంగళవారం పద్మశాలీలు తమ కులదైవమైన భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎలగందుల కృష్ణవేణి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి సిహెచ్.ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భక్తమార్కండేయ చిత్రపటానికి పూజలు జరిపి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పద్మశాలీ సంఘం అధ్యక్షులు తిరందాసు సత్యనారాయణ మాట్లాడుతూ తమ భక్తితో పరమశివుడిని మెప్పించి యమపాశాన్ని అడ్డుకున్న భక్త మార్కండేయుని చరిత్ర భావితరాలకు ఆధ్యాత్మిక సౌరభానికి నిదర్శనమన్నారు. మార్కండేయుడు తమ కులదైవం కావడం పద్మశాలీల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిహెచ్.రమేష్, ఎరమాద కుమార్, చెరుపల్లి పట్టాభిరామయ్య, ఎస్.వెంకటేశ్వర్లు,మహిళ సభ్యులు రూపాదేవి, సువర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు



దామరచర్ల జనవరి 24 ప్రభాతవార్త

రూ.229.25 కోట్ల వ్యయంతో బొత్తలపాలెం -వాడపల్లి ఎత్తిపోతల పనులను నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు గుత్తేదారు, అధికారులను కోరారు. మంగళవారం మండలంలోని తాళ్లవీరప్పగూడెం శివారులో కృష్ణానది వద్ద ఏర్పాటు చేయనున్న ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల నిర్మాణం వలన కాలువ చివర ఉన్న బీడు భూములు దాదాపు 10వేల ఎకరాలు సాగులోకి రానున్నాయని అన్నారు. అధికారులు గతంలో ఏర్పాటు చేసిన ప్రణాళిక ప్రకారమే పనులను నిర్దేశించిన సమయానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కుందూరు వీరకోటిరెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ పడిగపాటి కోటిరెడ్డి, వీరప్పగూడెం ఎంపిటిసి రాయికింది సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం నిషేదం: సిడిపిఓ మమత

మిర్యాలగూడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త

లింగ వివక్ష పాటిస్తే చర్యలు ఎదురొ క తప దని మిర్యాలగూడ అర న్ ఐసిడిఎస్ సిడిపిఓ మమత అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు పాఠశాలలో బేటి బచావో బేటి పడావో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహం నిషేదమని, బాలురతో సమానంగా బాలికలను చదివించాలన్నారు. అక్రమ దత్తత, భ్రూణహత్యలు, బాలికలకు అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్




లీలాకుమారి, పద్మ, మాధవి, ప్రిన్సిపాల్ సురేఖ, నాగమణి, శారదా, లలిత, గీత, షేహనాద్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పనులను వేగవంతం చేయాలి: ఆర్డీఓ చెన్నయ్య



మిర్యాలగూడ క్రైం, జనవరి 24 ప్రభాతవార్త

మన ఊరు మనబడి పథకం కింద ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలను ఈనెల 30లోపు ప్రజాప్రతినిధులచే ప్రారంభించాలని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని షాబునగర్, ప్రకాష్‌నగర్ ప్రాథమిక పాఠశాలలతో పాటు మాలోతండాలను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ పనులన్ని 29లోపు పూర్తి చేసి 30వ తేదీన గౌరవ ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవాలు నిర్వహించుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ఎంపికైన అన్ని పాఠశాలలో పనులను వేగవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్, పంచాయతీరాజ్ ఎఇ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిబిరం ప్రారంభం

త్రిపురారం, జనవరి 24 ప్రభాతవార్త

కంటి వెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని రాజేంద్రనగర్‌లో సర్పంచ్ గుండ్లపల్లి సునితవెంకటరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంధత్వ నివారణ కొరకు ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమంపై వైద్య ఆరోగ్య సిబ్బంది కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించి అర్హులైన వారందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్రిపురారం, రాజేంద్రనగర్‌లో 241మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాల్తీధర్మానాయక్, శిబిరం బృంద నాయకులు పి.లక్ష్మీనారాయణ, వైద్యులు ఎం.సంజయ్, కంటివైద్యాధికారి స్రీవణ, సూపర్‌వైజర్ లలితకుమారి, ఎఎన్ఎంలు జ్యోతి, జయరాణి, అంగన్‌వాడీ టీచర్లు ఉమ, జయ, ఆశావర్కర్లు సాలీ, విజయ, రమాదేవి, సీత, పద్మతో పాటు నాయకులు వెంకటరెడ్డి, బీకునాయక్ తదితరులు



పాల్గొన్నారు. స్థానిక రైతువేదికలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని జిల్లా పిఒడిటి డాక్టర్ గీతావాణి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తావునాయక్, ముబాసిరోద్దీన్

# మొల్ల గూడెంలో కంటి వెలుగు ప్రారంభం

రాజాపేట, జనవరి 24, ప్రభాతవార్త:



రాజాపేట మండలం మొల్లగూడెం గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచి గొడుగురాజు, ఎంపీటీసీ ఎడ్ల నరేష్‌రెడ్డి, ఉపసర్పంచి కవిత రవీందర్‌రెడ్డి, సెక్రటరీ మౌనికలు పాల్గొన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, రాజాపేట ప్రాథమిక కేంద్రం విద్యాధికారి డాక్టర్ భరత్, డాక్టర్ కవిత, డీఈఓ. మణికంఠ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

# ఎఎంసి చైర్మన్ చంద్రారెడ్డికి అభినందనల వెల్లువ

త్రిపురారం, జనవరి 24 ప్రభాతవార్త

నిడమనూర్ వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మర్ల చంద్రారెడ్డిని మంగళవారం మండలంలోని పలు గ్రామాల సర్పంచులతో పాటు పిఆర్‌టియు సంఘం, మిల్లర్స్ మర్యాద పూర్వకంగా బొకెలు అందజేసి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గజ్జల కోటిరెడ్డి, మధ్యాహ్న శ్రీనివాస్, జొన్నలగడ్డ రమేష్‌రెడ్డితో పాటు మాజీ సర్పంచులు ఇండ్ల జానకిరాములు, ఇంజం రాంరెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ఎల్.వెంకన్ననాయక్‌పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుల గోపినాయక్, సరాన్నల వెంకన్నయాదవ్, గుర్రం రవీందర్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిజాల విష్ణుకుమార్, రాష్ట్ర



కార్యదర్శి సిహెచ్ రవికుమార్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి సిహెచ్ పరమేష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, మిల్లర్స్ గుడుగుంట్ల శివగణేష్,

# ప్రజాభిప్రాయం మేరకు అనుమతులు ఇవ్వాలి

త్రిపురారం, జనవరి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని రెడ్డీస్‌ల్యాబొరేటరీస్ నూతనంగా నిర్మించే ప్లాంట్ నిర్మాణానికి ప్రజాభిప్రాయం మేరకు అనుమతులు ఇవ్వాలని బిజెపి శక్తికేంద్ర ఇంచార్జ్ కొప్పు సోమయ్య అన్నారు. మంగళవారం ఈ మేరకు స్థానిక సర్పంచ్ బాలరాణిబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డీస్‌ల్యాబ్ వల్ల ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులుపడుతున్నారని, దీంతో పాటు కాలుష్యంతో అనారోగ్య సమస్యలుతలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగోటి హరీష్, సింగం శంకర్, స్వప్న, అంబటి మహేష్ తదితరులు పాల్గొన్నారు ప్రమాద భీమా అమలు పట్ల హర్షం: గ్రామపంచాయతీల్లో మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేసున్న అర్హులైన వారందరికి ప్రమాదభీమా వర్తింప చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారి సర్క్యులర్ జారీ చేయడం పట్ల జిల్లా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పోలే సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణతో కలిసి అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాదభీమా వర్తింప చేసేందుకు గ్రామపంచాయతీలు తీర్మానాలు చేసి పంచాయతీల్లోని ఏ నిధుల నుండైనా భీమా ప్రీమియం వచ్చేనెల 15లోగా చెల్లించడంతో పాటు వాటిని ప్రీమియం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రెన్యువల్ చేయాలన్నారు. వారి వెంట

# రాజాపేట బాలికల పాఠశాలలో ఆత్మరక్షణ కార్యక్రమాలు

రాజాపేట, జనవరి 24, ప్రభాతవార్త:



రాజాపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ ఆదేశానుసారం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బాలికల ఆత్మరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాణి రుద్రమ కరాటే అసోసియేషన్ నుండి మాస్టర్ క్రాంతి వచ్చేనెల 23 తేదీ వరకు వారానికి రెండు ఆత్మరక్షణ క్లాసులు నిర్వహిస్తారని తెలిపారు.

# క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుంది:

## ఎంపీపీ నెమ్మాది బిక్షం

పెన్‌పహాడ్, జనవరి 24, ప్రభాతవార్త:

క్రీడలు విద్యార్థుల్లో దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి జీజేఆర్ కప్ కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మంత్రి జగదీష్‌రెడ్డి క్రీడాకారులకు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ నకిరేకంటి రవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శీనయ్య, వెంకన్న, నోడల్ అధికారి వస్రాం, ఎస్సో ఆసియా జెబిన్,



నాయకులు మామిడి అంజయ్య, తూముల ఇంద్రసేనారావు, ఒగ్గు గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజా ప్రతినిదులు సమన్వయంతో పనిచేయాలి

### ఎంపీపీ ముప్పాని ఆశ

మోతె, జనవరి 24, ప్రభాతవార్త:

అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ ముప్పాని ఆశా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్‌లో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. శ్రీరాంసాగర్ నీల్లు వేసవి సాగుకు అధికారులు 24 గంటల విద్యుత్ సరఫరా చేయట్లేదని ప్రజాప్రతినిధులు సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో మిర్చి కొనుగోలు కేంద్రాలను బుర్కచర్ల, మామిళ్లగూడెం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వెలుగు అధికారులు తెలిపారు. ఉపాది హామీ కూలీలకు సకాలంలో బిల్లులు



చెల్లించాలని, సకాలంలో చెల్లించకపోతే గ్రామాలలో ఉపాధి పనులు కొనసాగడం కష్టమని సర్పంచ్ యుగంధర్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ పుల్లారావు, తాశీల్దార్ యాదగిరి, సహకార సంఘం చైర్మన్ కె. వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీ ఓ. హరిసింగ్, వ్యవసాధికారి అరుణ, పశువైద్యాదికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం వెంకయ్య, ఏపీఓ వెంకన్న, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం

యాదగిరిగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త:



జాతీయ బాలిక దినోత్సవం సందర్బంగా మంగళవారం యాదగిరిగుట్టలో జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ, యాదాద్రి భువనగిరి, జిల్లా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

తుర్కపల్లి ప్రభాతవార్త:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తుర్కపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్బంగా తుర్కపల్లి నగర్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ బానోత్ సాయిరాం మాట్లాడుతూ.. 18 లక్షల మంది స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌పైన ఆధారపడి చదువుతున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ లేక ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 2,200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు



చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ అరవింద్, ఎస్ఎఫ్‌డి కో కన్వీనర్ గుగులోత్ నితిన్, పాముల మహేష్, కుంచాల బబ్లూ, చిలుకూరు శివ, కార్యకర్తలు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురలి కుటుంబానిక్లి ఐలయ్య సాయం

యాదగిరిగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో దుంపళ్ల అశోక్ సతీమణి కవిత అనారోగ్యంతో మరణించగా మంగళవారం మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ఆర్థిక సాయం అందజేశారు. మనోధైర్యాన్ని కుటుంబానికి అందించారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలోని మండల ప్రాథమికోన్నత సమగ్ర శిక్షణ తెలంగాణ ఆధ్వర్యంలో బాలికా ఆత్మరక్షణా కార్యక్రమం సర్పంచ్ మీసాల శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు హనీఫ్ హమ్మద్ మాట్లాడుతూ.. అత్మరక్షణ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడంతోపాటు జరిగే ప్రమాదాలు నుండి తనకు తానే కాకుండా తోటి వారినీ కాపాడుకోవడం, మానసికంగా, శారీరకంగా దృడంగా ఉండగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు శ్రీనివాస్, మహేష్, సొమ్లా నాయక్, స్వప్న, సంతోష్, కృష్ణయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ జయంతి ఉత్సవాలు

రాజాపేట, జనవరి 24, ప్రభాతవార్త:



శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి సందర్బంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చల్లూరు గ్రామంలో మార్కండేయ మహర్షి ఉత్స వాలు, గ్రామ సంకీర్త ఘనంగా జరిగాయి. అనంతరం తీర్ద ప్రసాదం పంపిణీ జరిగింది. జై మార్కండేయ మహర్షికి జై నామస్మరణంతో గ్రామం మార్మోగింది.

# గ్రామ అభివృద్ధి కోసం గ్రామసభ

తుర్కపల్లి ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోగుల ఆంజనేయులు అధ్యక్షతన గ్రామ అభివృద్ధిపై గ్రామ సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్బంగా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో నిర్వహిస్తున్న పనులను వివరించారు. అనంతరం పిఆర్ ఈఈ, డిఈలు



గ్రామ పునర్నిర్మాణంలో భాగంగా గ్రామంలో నూతనంగా తయారు చేసిన లేఅవుట్‌ను గ్రామసభలో గ్రామస్తులు అందరికీ చూపించి వివరించారు. ఈ సందర్బంగా అడిషనల్ చేసిన కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రిలో 2020-21 సంవత్సరానికి గ్రామంలో 100% ఇంటి పన్నులు వచ్చినట్లు, 2022-23 సంవత్సరానికి 73% ఇంటి పన్నులు వచ్చినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు ప్రతి నెల రూ.53 వేలు జీతాలు ఇస్తున్నట్లు తెలిపారు. 75 కుటుంబలకు దళిత బంధు



సంపూర్ణంగా అందించినట్లు, నూతన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రూ.20 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవనం మంజూరు అయినట్లు, దత్తత గ్రామంలో 312 మందికి పెన్షన్లు వస్తున్నట్లు తెలిపారు. ఆరు కోట్ల వ్యయంతో వాసాలమర్రి నుండి కొండాపూర్ వరకు బిటి రోడ్డు పూర్తయినట్లు, రూ.రెండు కోట్ల 35 లక్షల రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని గ్రామంలో పెంకుటిల్లను పూర్తిగా తొలగించి కొత్త లేఅవుట్ ప్రకారం ప్లానింగ్‌తో నూతన ఇండ్ల నిర్మాణానికి లేఅవుట్ రూపొందించినట్లు తెలిపారు. గ్రామంలో మొత్తం 481 ఇండ్లు అవసరం ఉన్నాయని, అధికారులు గుర్తించినట్లు తెలిపారు. గ్రామంలో స్థలాలు కోల్పోయిన వారికి 259 సర్వే నెంబర్లు 11 ఎకరాల ప్రభుత్వ స్థలంలో వారికి ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎవరైనా సొంతంగా నూతన ఇల్లు నిర్మించుకోవాలని అనుకునేవారు. గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకుని నిర్మించుకోవచ్చని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడి, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, డిఆర్‌డివో మందడి ఉపేందర్‌రెడ్డి, డిపిఓ సునంద, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, డిఎల్ పిఓ యాదగిరి, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈలు తులసీ కృష్ణ, సాయి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మధు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ఠకు 50 వేలు ఆర్థిక సాయం: బిల్యా నాయక్

దేవరకొండ, జనవరి 24, ప్రభాతవార్త:



మండలంలో కొండ భీమనపల్లి గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న బొల్లిగుట్ట తండాలో జరగబోయే బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలకు టీపీసీసీ సభ్యులు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ మంగళవారం రూ.50,000 ఆర్థిక సాయం గ్రామస్తులకు అందజేశారు. ా బిల్యా నాయక్ మాట్లాడుతూ జరగబోయే బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, గ్రామ ప్రజలందరికీ బొడ్రాయి ప్రతిష్ఠ అనుగ్రహం కలిపి అష్ట ఐశ్వర్యం, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సుభిక్షంగా పండాలని ఆయన కోరారు. స్థానిక ఉపసర్పంచ్ రాజు, దేవుజి, సామియ, నగేష్, బాలు, చందర్, సాయి, శివ, గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మట్టంపల్లి జనవరి 24 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్,మట ్టపల్లిరావు,కార్యనిర్వ



హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్యకేసులో నిందితుల అరెస్టు

**నకిరేకల్, జనవరి 24 ప్రభాతవార్త**

మండలంలోని తాటికల్‌కు చెందిన ఆకిటి వెంకటయ్య హత్యకేసులో నిందితులను అరెస్టు చేసి నకిరేకల్ కోర్టులో హాజరుపర్చి, నల్లగొండ జిల్లా కోర్టుకు తరలించినట్లు నకిరేకల్ ఇన్‌స్పెక్టర్ ఎ.వెంకటయ్య తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన అందించిన వివరాల ప్రకారం మండలంలోని తాటికల్‌కు చెందిన ఆకిటి వెంకటయ్యకు, వనం సైదులుకు మధ్య భూతగాదాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి గతంలో వీరిపై కేసులు కూడా నమోదు అయి ఉన్నాయి. అయితే ఈనెల 20న ఆకిటి వెంకటయ్య(55) కాలకృత్యములు తీర్చుకోవడానికి తెల్లవారుజామున గ్రామంలోని చెరువువైపునకు పోగా మాటువేసిన వనం సైదులుతోపాటు అతని కుమారులు వనం నాగరాజు, వనం గోపిలు చెరువువద్ద మాటువేసి వెంకటయ్యతో గొడవపడి మెడకు తాటుకట్టి చెరువులో ముంచి చంపినట్లు మృతుని కుమారుడు ఆకిటి సైదులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు పరిశోధనలో భాగంగా చందంపల్లి స్టేజివద్ద నిందితులైన తాటికల్‌కు చెందిన వనం సైదులు, వనం నాగరాజు, వనం గోపిలతోపాటు ఈదులూరుకు చెందిన నార్ల యాదయ్యలను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా వారిని జిల్లా కోర్టుకు తరలించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎఎస్ఐ కృష్ణాచారి, పోలీస్‌సిబ్బంది మధుకర్, కొండ రమేష్, జనార్థన్ పాల్గొన్నారు.

# చంద్రన్న వర్థంతి సందర్భంగా స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

**డిండి, జనవరి 24 ప్రభాతవార్త**



దేవరకొండ మాజీ సర్పంచి, దివంగత కార్మిక నేత, స్వర్గీయ హన్మంతు చంద్రన్నగౌడ్ 18వ వర్ధంతి సందర్భంగా డిండి మండలం గోనకోల్ గ్రామంలోని ప్రాథమిక పాటశాల నందు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, చాకలెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బొల్లే మంజుల శైలేష్, దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాజుల రాజేష్, కొమ్మినేని ఆంజనేయులు,హెడ్మాస్టర్ యాదయ్య, గ్రామస్థులు శైలేష్,ఏసోబు,నిరంజన్,కామేపల్లి వెంకటయ్య, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్‌గౌడ్,సాయి చంద్రగౌడ్,రమేష్, జ్ఞానేశ్వర్,హరిదాస్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా సర్వసభ్యసమావేశం

**అధికారులు ,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి**

**జెడ్‌పి ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి, ఎంపిపి విజయలక్ష్మి**

**తిప్పర్తి,24 జనవరి,ప్రభాతవార్త:**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు అధ్యక్షత సజావుగా జరిగింది.అన్ని శాఖల అధికారులు కలిసి సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపిపి అన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలన్నారు. సమావేశంలో జెడ్‌పి ఫ్లోర్ లీడర్,తిప్పర్తి జెడ్‌పిటిసి పాశం రాంరెడ్డి మాట్లాడుతూ వివిద శాఖల అధికారులతో గ్రామాల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మండల వ్యవసాయ ఆర్టికల్చర్ అధికారిని రైతులు వేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంటివెలుగు కార్యక్రమంపై సంబందిత అధికారులు సక్రమంగా జరిగేవిదంగా చూడాలన్నారు. కంటివెలుగు కార్యకమ్రాన్ని గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యుత్ సమస్యపై ఎంపిటిసిలు, సర్పంచులు సభ దృష్టికి తీసుకురావడంతో నూతనంగా వచ్చిన ఏఈకి



మండలంలోని విద్యుత్ సమస్యలపై వివరించారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపిడివో మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, ఏంఈవో అరుంధతి, వివిద శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు

**28 వరకు అన్ని పోస్ట్ ఆపీస్‌లో స్పెషల్ డ్రైవ్**

**జగిత్యాల అసిస్టెంట్ సూపరిండెంట్ కిరణ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

భారతదేశ వ్యాప్తంగా ఈ ఏడాది తపాల శాఖలోని అన్ని పోస్టల్ పథకాలకు భారీగా వడ్డీ రేట్లు పెరగాయని జగిత్యాల అసిస్టెంట్ సూపరిండెంట్ కిరణ్ తెలిపారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియో గించుకొని పొదుపు పథకాలలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి పోస్ట్ ఆఫీస్ వడ్డీరేట్లు సవరిస్తూ ఉంటుంది.ఇందులో భాగంగా జనవరి



1,2023 నుండి పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు భారీగా పెంచిందని,వాటికి సంబంధించిన వివిధ స్కీముల వడ్డీ రేట్ల వివరాలను తెలిపారు.సేవింగ్స్ అకౌంట్ 4% రికరింగ్ డిపాజిట్ అకౌంట్ 5.8%,టైం డిపాజిట్ అకౌంట్ 1 సంవత్సరం 6.6%,2 సంవత్సరం 6.8%,3వ సంవత్సరం 6.9%,5వ సంవత్సరం 7%,మంత్లీ ఇన్కమ్ స్కీం అకౌంట్‌లో 7.1% నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ 7%,కిసాన్ వికాస్ పత్ర 7.2%' సీనియర్ సిటిజన్స్ అకౌంట్ 8%,సుకన్య సమృద్ధి అకౌంట్ 7.6% పిపిఎఫ్ అకౌంట్ 7.1% వడ్డీ లభిస్తుందని అన్నారు.పెరిగిన వడ్డీరేట్లు ప్రజలకు తెలియపరచుటకు ఈనెల 28వ తేది వరకు జగిత్యాల,కరీంనగర్,సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని పోస్ట్ ఆఫీస్‌లలో స్పెషల్ అకౌంట్ ఓపెనింగ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని,ఈ సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అసిస్టెంట్ సూపరిండెంట్ కిరణ్ కోరారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

**....జెడ్‌పి ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి**

**తిప్పర్తి,24 జనవరి,ప్రభాతవార్త:**

మహిళలు సవ్యం శక్తితో ఎదగాలని నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ ఫ్లోర్‌లీడర్ , తిప్పర్తి జెడ్‌పిటిసి పాశం రాంరెడ్డి అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని సమభావన, సమైఖ్య కార్యాలయంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనగా ఎపిఎం శ్రీదేవి, సమభావన సంఘం అధ్యక్షురాలు సునీత, జెడ్‌పిటిసిని, ఎంపిపి, సర్పంచ్‌ను శాలువాలతో సత్కరించారు. మండలంలో పొదుపు సంఘాల పనితీరుపై ఏపిఎం శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న విబికెలకు 1రూం ఏర్పాటు చేయాలని శ్రీదేవి జెడ్‌పిటిసి, ఎంపిపి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించివారు మండలసర్వసభ్య సమావేశంలో




సర్పంచులకు ఒక రూం ఏర్పాటు చేసేవిదంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్,సిసిలు రామస్వామి, జ్యోతి, ఎమ్మెల్యే రాణి, విబికెలు కోటిరెడ్డి, రుమానా, సువర్ణ, వసంత, రాణి, అశ్వని , హేమలత, అన్నపూర్ణ , తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మన బడి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మన ఊరు–మన బడి,మన బడి–మన బస్తీ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ జి.రవి ఆదేశించారు.నూతన సమీకృత కార్యాలయంలో మంగళ వారం మన ఊరు–మన బడి పనుల గురించి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి.ఈ సమా వేశంలో అడిషనల్ కలెక్టర్,డిఈవో, డిఆర్‌డీవో, డిపివో, మండల ముఖ్య అధికారులు, ఈఈ,డిఈ, ఎఈ,ఎంఈవో, ఎంపిడివో, ఎడిఎం, టిసిఎస్ డిఆర్‌పి కలెక్టరేట్ సూపరిండెంట్‌లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓదార్చే మాటల కన్నా-సహాయం చేసే చేతులే మిన్న

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల పెండ్లి విషయంలో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమానికి కొంత ఆర్థిక సహాయం అందించుటకై ఈ స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేశారు.ఈ సేవాలో భాగంగా గుల్లపేట గ్రామానికి చెందిన చింతకింది గంగాధర్–సుజాత ప్రథమ పుత్రిక సంయుక్త వివాహానికి రూ.10 వేలు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,కార్యదర్శి తాటిపాముల వినోద్‌కుమార్,కోశాధికారి మానపురి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు.గీతా స్కిల్ హౌజ్ అధినేత కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి పట్టుచీర అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంధ సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్,జోగ మల్లేషం,పొలాస శంకర్,కొక్కుల శేఖర్,బోగ రాజేశం,సామల నటశేఖర్,చిలుక రాజన్న,కొక్కుల ప్రభాకర్,మానపురి రాజనర్సయ్య,కస్తూరి నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దళితులు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ...... ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

కొండమల్లేపల్లి,24,జనవరి,(ప్రభాతవార్త): ధళితులు అభివృద్ధి సాధించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు మంగళవారం కొండ మల్లేపల్లి మండల దేశ్ముఖ్ కుంట గ్రామంలో 7.50లక్షలతో చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏకోరుకున్నారో సిఎం కెసిఆర్ అవన్నీ చేస్తున్నారని అన్నారు. టిఆర్ ఎస్‌తోనే ధళితుల అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు.తళితుల అభివృద్ధికై ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై కెసిఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, సర్పంచులు ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, జెడ పిటిసి సలహాదారుడు పసునూరు యుగంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్ నేనావత్ రాంబాబు నాయక్, గుండెబోయిన లింగం యాదవ్, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, రమావత్ లాలునాయక్, స్థానిక సర్పంచ్ రుద్రమ్మ శ్రీను,



ఉప సర్పంచ్ ఆకుల సురేష్,బొడ్డుపల్లి కృష్ణ రావుల వెంకటయ్య, సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చనోమోని ఇద్దయ్య, రమావత్ భీం సింగ్,రాములు నాయక్. ఎంపిడివో బాలరాజు రెడ్డి, శంకర్‌నాయక్ పోషమోని శ్రీను, హరికృష్ణ, రామకృష్ణ, సాయిలు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకిచ్చిన హామీలను అమలు చేసేది ఎన్నడు.

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్ జనవరి 24 (ప్రభాతవార్త) రైతులకిచ్చిన హామీలను అమలుచేసేదెన్నడు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9, 2021న కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ సంయుక్త కిసాన్‌మోర్చాకు ఇచ్చినహామీలను అమలు చేస్తామని చెప్పారన్నారు. నేటికి అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మోసపూరిత ఆలోచనలతో రద్దు చేసిన మూడు



నల్లచట్టాలను మరో రూపంలో అమలు చేయ ప్రయత్నిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ జనవరి 26న జిల్లా కేంద్రాలలో ట్రాక్టర్ వాహనాలతో ర్యాలీలు నిర్వహించాలని సంయుక్త కిసాన్‌మోర్చా నిర్ణయించిందన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించే చట్టం చేయాలని నిర్ణయించారు. విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దసంఖ్యలో రైతులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మట్టంపల్లి మండల కార్యదర్శి అమరారావు పున్నయ్య, నాయకులు జక్కుల శ్రీనివాస్, గుండెబోయిన వెంకన్న, జక్కుల వెంకటేశ్వర్లు, జక్కుల రమణ, నలమాద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనులు చేయాలి - జడ్పీ చైర్మన్

నార్కట్‌పల్లి, జనవరి 24 (ప్రభాతవార్త) మండలంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు చేయాలని ,నార్కట్‌పల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి సూచించారు.మంగళవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలకు రావలసిన నిధులను రాకుండా ఎక్కడిక్కడ కేంద్రం అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు.మన్‌రేగా నిధులను పూర్తిగా వినియోగించుకునేది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని ఆయన అన్నారు.మండలంలోని చాలా చోట్ల బెల్ట్‌షాపులు




విచ్చలవిడిగా సమయపాలన లేకుండా నిర్వహిస్తున్నారని, దనిపై సంబంధిత శాఖ వారు కఠినంగా వ్యవహరించి నియంత్రించాలని అన్నారు. గ్రామాలలో చెరువులు, భూముల అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు.ఇటీవలి పలు సందర్భాలలో మండల కేంద్రంలో సొంత ఇల్లులేని వారి కుటుంబ సభ్యులు ఎవరైనా చనిపోతే అద్దె ఇంటి యజమానులు శవాన్ని పెట్టనయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల గురించి తెలుసుకున్న ఆయన రూ.10లక్షల నిధులతో నార్కట్ పల్లి పట్టణంలో శవాన్ని పెట్టడానికి మరియు సంబంధిత కార్య క్రమాలను నిర్వహించు కోడానికి ఒక భవన నిర్మాణాన్ని మంజూరు చేసి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఆయన ప్రకటనపై ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలు మరియు నార్కట్‌పల్లి ప్రజా ప్రతినిధులు ఆయనక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ మురళి మోహన్, ఎంపిడిఓ యాదగిరి,వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా మారిన ప్రధాన రహదారి

### రోడ్డు మర్మత్తులు చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

కోదాడ టౌన్, జనవరి 24 (ప్రభాతవార్త) మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి బైపాస్ వై జంక్షన్ నుండి పట్టణంలోని రంగా థియేటర్ మీదుగా విజయవాడ వైపు ఉన్న జంక్షన్ వరకు ప్రధాన రహదారి గుంతలమయంగా మారి వాహనదారులకు చాలా ఇబ్బంది కలుగుతుందని, గుంతల వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ప్రధాన రహదారికి టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సాతులూరి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, చల్లా వెంకటకృష్ణలు మంగళవారం జిల్లా



సమాచార అధికారి రాజేంద్రకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ చొరవతో పట్టణంలోని ప్రధాన రహదారి మరమ్మత్తులను త్వరగా చేపట్టాలని, టెండర్లు పిలిచి నూతన రోడ్డుకు నిధులు సమకూర్చాలని కోరినట్లు తెలిపారు. లేని పక్షంలో బిజెపి తరపున రిలే నిరహార దీక్షలు చేపడతామన్నారు.

# ఆర్టీసీ ప్రయాణం క్షేమం, సురక్షితం

## నకిరేకల్ మున్సిపల్ చైర్మన్

నకిరేకల్, జనవరి 24, (ప్రభాతవార్త):



టీఎస్ ఆర్టీసీ యండి. శ్రీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఆర్టీసీ ప్రచార రథం కళాజాత ద్వారా ప్రయాణికులకు ఆర్టీసీ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ అవగాహన కల్పిస్తూ మంగళవారం నకిరేకల్ పట్టణంలో తమ ఆట పాటల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీ విద్యార్థులకు వికలాంగులకు కిడ్నీ బాధితులకు అనేక రాయితీలు కల్పిస్తూ ప్రయాణికులకు క్షేమంగా సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుస్తుంది అని ప్రజలందరు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఉమా కృష్ణమూర్తి, కౌన్సిలర్‌లు బాణావతు వెంకన్న, కందాల బిక్షంరెడ్డి, ఘర్షకోటి సైదులు, రాచకొండ సునీల్, సూర్యాపేట డిపో నిర్మల, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాలను, ఆన్లైన్ మోసాలను గ్రహించాలి

## జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్

సూర్యాపేట, జనవరి 24, (ప్రభాతవార్త):



ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. నేటి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 10 పిర్యాదులు వచ్చాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రతి పిర్యాదుదారితో మాట్లాడి సమస్యలు తెలుసుకొని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాల జారీ చేసినారు. సమస్యలపై త్వరగా చర్యలు తీసుకుని బరోసా కల్పించాలి అన్నారు. ప్రజలు సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు.

# తాగు నీరు అందించాలని ఎంపీడీవోకు వినతి

నిడమనూరు, జనవరి 24 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో గత కొంత కాలంగా మంచి నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేతి పంపులు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా తయారయ్యాయని వెంటనే మరమ్మత్తులు చేయించి నల్లాల ద్వారా మంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రమోద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు అందించడం లేదని, ఒకటి, రెండు వార్డులలో వచ్చినా కూడా రెండు బిందెలు మురుగు నీరు రాగానే బంద్ అయిపోతున్నాయని, చేతి పంపులు ఎక్కడా నడవడం లేదన్నారు. కొన్ని నెలలుగా చేతి పంపులు చెడిపోయి ఉన్నా పట్టించుకునే నాధుడు లేడని, నిరుపయోగంగా తయారై డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. పార్టీ ఆధ్వర్యంలో పలు వార్డులలో పర్యటించి చేతి పంపులను, నీటి సరఫరాను పరిశీలించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం ఎంపీడీవో ప్రమోద్‌కుమార్‌కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, ఆకారపు నరేష్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు, కుంచెం శేఖర్, వింజమూరు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.